నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

జీపీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి మండలం దాసరిగూడెం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు గురువారం జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా గురువారం నల్లగొండ గడియారం సెంటర్‌లో జిల్లా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని నల్లగొండ పట్టణ డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ముస్లింలకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. పండుగల వేళ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మిలాద్ కమిటీ వారికి అభినందనలు తెలిపారు. మిలాద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో దాదాపు 300 మందికి పైగా రక్తదానంలో స్వచ్ఛందంగా కులమతాలకు అతీతంగా రక్తదానం చేశారని కమిటీ సభ్యులు సెక్రటరీ సయ్యద్ హబీబ్ ఉద్దీన్ ఆబీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జాఫర్, సీపీఐ(ఎం) నాయకులు హాషం, సలీం, అడ్వకేట్ మసి, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ జమాల్ ఖాద్రి, మిలాద్ కమిటీ సభ్యులు ఫసియుద్దీన్, ఇమ్రాన్, హబీబ్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సమ్మెకు మద్దతు తెలిపిన జూలకంటి



అడవిదేవులపల్లి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. అడవిదేవులపల్లి మండలం ఎంఆర్ఓ ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఆశ వర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆరోపించారు. ఆశ వర్కర్లకు 18వేలు వేతన ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కార్డు జారీ చేయాలన్నారు, ప్రమాద బీమా ఐదు లక్షల ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని కోరారు. ఏఎన్ఎం, జీఎన్ఎమ్, పోస్టులలో ఆశలకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఆశాలకు జాబ్ కార్డు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, సైదులు, శ్రవణ్, సైద, జగన్, హనుమంతు, ఆశా వర్కర్లు కళావతి ,ఉషారాణి, భాగ్యమ్మ, జానకమ్మ ,పద్మ ,సుజాత, రోజా



మిర్యాలగూడ రూరల్

తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో గురువారం ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మంగతాయారు, గోపిక, జ్యోతి, రషీద, రాజేశ్వరి, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్స్‌కు 18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ముందు మూడవ రోజు గురువారం నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు,చిట్టి, విమల, విజయ, లలిత, అంజమ్మ, మంజుల, వెంకటమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : ఆశావర్కర్ల సమస్యలు



దేవరకొండ

పరిష్కరించాలని ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు తరి రామకృష్ణ, ఆశావర్కర్ల మండల నాయకులు వెంకటమ్మ, సత్తెమ్మ, సత్యవతి, నారాయణమ్మ, మంగమ్మ, నాగమణి, ప్రేమలత, ఉమ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, ఫిక్స్‌డ్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించాలని వీఓఏల సంఘం జిల్లా నాయకురాలు మంత్రాల మంగమ్మ, సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో ఆశ వర్కర్ల నాలుగో రోజు సమ్మె సందర్భంగా వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టీ. పార్వతమ్మ, పూలమ్మ, పుల్లెంల పుష్ప, విజయ, చంద్రకళ, రాజేశ్వరి, దనమ్మ నిర్మల, యాదమ్మ, వసంత, రుద్రమ్మ, పద్మ యల్లమ్మ, ప్రేమలత, శైలజ, శారద, శైలజ, అరుణ, తదితరులు పాల్గొన్నారు

త్వరలో ఆర్డీఓ కార్యాలయం ప్రారంభం

- రెవెన్యూ డివిజన్‌గా చండూరు
- తుది నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం
- ఐదు మండలాల ప్రజలకు చెరువు కానున్న ఆర్డీఓ సేవలు



నవతెలంగాణ-చండూరు

త్వరలో ఆర్డీఓ కార్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. చండూర్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటైంది. ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణ అనంతరం తెలంగాణ ప్రభుత్వం బుధవారం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వం పాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు మండలాలు, ఆర్డీఓ కార్యాలయాలను గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో పరిపాలన ప్రజలకు చేరువైంది. అందులో భాగంగానే మునుగోడు నియోజకవర్గంలో గతేడాది గట్టుప్పల ప్రజల చిరకాల కోరిక అయిన గట్టుప్పల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించారు. ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు చండూరు కేంద్రంగా మునుగోడు, గట్టుప్పల్, మర్రిగూడ, నాంపల్లి మండలాలను కలుపుతూ ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రకటిస్తూ సెప్టెంబర్ 5న నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణ సెప్టెంబర్ 20న ముగియడంతో తుది నోటిఫికేషన్ బుధవారం విడుదలైంది. గతంలో మర్రిగూడ, నాంపల్లి మండలాలు దేవరకొండ ఆర్డీఓ పరిధిలో ఉండడంతో అక్కడి నుంచి దస్తావేజులు తెప్పించుకునే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో మరో వారం, పది రోజుల్లో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కానుంది. ఆర్డిఓను కూడా నియమించనున్నారు.

చండూరులో ఏర్పాటవుతున్న ఆర్డీఓ కార్యాలయ భవనం

చండూరు పట్టణంలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న స్త్రీ శక్తి భవన్ పునరుద్ధరణ పనులు పూర్తి కావచ్చాయి. భవనం నిరుపయోగం ఉండడంతో పూర్తిస్థాయిలో వినియోగానికి తీసుకొచ్చేందుకు రూ.10 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టి త్వరగా వచ్చిన అందుబాటులోకి ఇచ్చేటందుకు అధికారులు కృషి చేస్తున్నారు. వారం రోజుల్లో భవనం నిర్మాణం పూర్తిగా దుబాటులోకి రానుంది. చండూరు పట్టణంలో ఏర్పాటు చేయనున్న తుది నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసింది. కార్యా లయ ప్రారంభోత్సవానికి మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

బెదిరింపులతో ఉద్యమాలను అణచివేయాలనుకోవడం అవివేకం



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను విధుల్లో హాజరు కాకపోతే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం అవేకమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఐసీడీఎస్ ఆఫీసు ముందు నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె 18వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ అనేక రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నాయని అందులో భాగంగా తెలంగాణ ధనిక రాష్ట్రం, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి అంగన్వాడీల వేతనాలు పెంచడానికి ముందుకు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తక్కువ వేతనాలు ఉన్న రాష్ట్రాలను చూపిస్తూ మన రాష్ట్రం ఎక్కువగా ఉందని చెప్తున్నా మంత్రులు, ఎమ్మెల్యేలు అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువ వేతనాలను ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. సంగీతానికి చింతకాయలు రాలుతయా భజన చేస్తే తెలంగాణ వచ్చిందా? పోరాడితే వచ్చిందా ? పెట్రోలు పోసుకొని అగ్గిపెట్ట దొరకలేదు నీకు, కానీ నిన్ను చూసి మా పోరగాండ్లు పెట్రోలుతో అగ్గిపెట్టుకొని సచ్చారు. దానికి నిన్నెప్పుడైనా నిందించామా ? రెచ్చగొట్టావు అని ఆరోజు ఏమైనా అన్నామా ? ఉద్యమాలు ఎవరో రెచ్చగొడితే రావు కడుపు మండితే వస్తాయి. ఆ మాత్రం సోయి లేకుండా మంత్రులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30న నిర్వహించనున్న మంత్రివర్గ సమావేశంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పట్ల స్పందించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని, ఎక్కడ కనిపిస్తే అక్కడ అడ్డుకుంటామని, సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు ప్రమీల, ప్రకృతాంబ కళ్యాణి, విజయ, సరిత, యాదమ్మ, సునీత సముద్రమ్మ, నీలవేణి, సరోజనమ్మ, రేణుక, జ్యోతి పార్వతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్రంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెలు చేస్తున్న అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలపై ఈ నెల 29న నిర్వహించే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో చర్చించి, కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో అంగన్వాడీ, ఆశాలు చేస్తున్న సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. 18 రోజులుగా అంగన్వాడి,4 రోజులుగా ఆశా, గురువారం నుండి మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఇదే మొండి వైఖరి అనుసరిస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. అంతకుముందు ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ చెల్లం పాండురంగారావు అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ



మర్రిగూడ

కార్యదర్శి ఏర్పుల యాదయ్య, అంగన్వాడీ ఆశ యూనియన్ నాయకులు ఆర్ శోభ, కే.రజిత, బీ.శోభారాణి, సువర్ణ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, కాలం సుజాత, జే.అనిత, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 18 వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయగౌడ్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు కే.దారి, సత్తమ్మ, నాగమణి, రమణమ్మ, సునీత, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలని అంగన్వాడీ టీచర్లు గురువారం వినాయకుడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు బొందు పార్వతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, సమ్మె చేస్తున్న సంఘాల పట్ల ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అంగన్వాడీలపై అనుచితంగా వ్యాఖ్యలు చేయటం అర్థరహితమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం అంగన్వాడీల18వ రోజు సమ్మె ఐసీడీఎస్ కార్యలయం నుండి డిండి చౌరస్తా వరకు వరకు నిరసన ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, కోశాధికారి జే.వెంకట్ రాములు, ఏ.మల్లయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, టిప్పర్తి మమత, శాంతా బాయి, జయమ్మ, విజిత, సుజాత, ద్రౌపతమ్మ, బంగారి, సునిత లక్ష్మమ్మ పిట్టి, సత్యజ్యోతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి శేఖరాచారి, సిపిఐ మండల కమిటీ సభ్యులు వింజమూరు నరసింహ, శంకర్, సైదులు, శ్రీకాంత్, అంగన్వాడీలు రమాదేవి, యాదమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



'జాషువా స్ఫూర్తిని కొనసాగిద్దాం'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

దళితవాదాన్ని విస్తరింపచేయడానికి గుర్రం జాషువా నిర్విరామంగా కృషి చేశారని ప్రముఖ కవి బెల్లి యాదయ్య అన్నారు. గురువారం స్థానిక నల్లగొండ పట్టణంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో గుర్రం జాషువా 128వ జయంతి సభను కేవీపీఎస్, టీవీఎస్కే, పీఎన్ఎం ఆధ్వర్యంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లి యాదయ్య మాట్లాడుతూ 1990 తర్వాత అనేకమంది కవులకు ఆదర్శంగా నిలిచినవారు జాషువా అన్నారు. పద్యంలో ఉన్న ఎంత కఠినమైన బావాన్ని ఐనా సులభంగా వ్యక్తపర్చగలిగాడని, సమాజంలో సంస్కరణలు రావాలని కోరుకున్న జాషువా అనేక అవమానాలకు గురయ్యాడన్నారు. అవమానాలు ఎదుర్కొన్న చోటనే అవార్డులు అందుకున్నాడన్నారు. జాషువా అందించిన స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

విశ్వ కవి జాషువా : చొల్లేటి ప్రభాకర్

విశ్వ కవి గుర్రం జాషువా సాహిత్యం ఖండాంతరాలు దాటిందని చాలా గొప్ప కవి అని రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గుర్రం జాషువా వ్రాసిన కవిత్వాలు ఇంగ్లీష్, తమిళ బాషలలోకి తరుజుమా చేయబడిందన్నారు. వారు చేసిన రచనలు సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తున్నా యన్నారు. వివక్షతలు లేని సమాజ స్థాపనకై ఆయన కవిత్వం హితోధికంగా తోడ్పడిందన్నారు.

కులం, వర్ణం లేని మార్గాన నడుచుకోవడమే జాషువా దారి కవి తండు క్రిష్ణ కౌండిన్య

కుల, మతాలు గీసుకున్న పంజరాన బందికాకుండా విశ్వ కవిగా చలామణి అవుతానని ప్రతినబూని పైకొచ్చిన కవి గుర్రం జాషువా అన్నారు. దళితుడిగా తన జీవితాన్ని దుర్భరంగా గడిపినాడని, ఈ దుర్భర జీవితాన్ని గబ్బిలం రూపంలో వివరించిన తీరు వర్ణణానతీతం అన్నారు. దేశం ఒక్కటే గాని వర్గాలు రెండు అని అవి అగ్ర వర్ణాలని, నిమ్న వర్గాలుగా చలామణి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి నాగయ్య, పగడాల నాగేందర్, మునాస్ వెంకన్న, సాగర్ల సత్తయ్య, లింగమూర్తి, నర్సింహ్మ మల్లెపాక వెంకన్న, పందుల సైదులు, కె.పర్వతాలు, దండుకు లక్ష్మీ నారాయణ, ఎడ్ల సైదులు, గాదే లింగస్వామి మోత్కూరి శ్రీనివాస్, బండారు శంకర్, బకరం శ్రీనివాస్, సాగర్, జనార్ధన్‌గౌడ్, కొండేటి మురళి, గాదే నర్సింహ్మా, భీమార్జున్ రెడ్డి, భూతం అరుణకుమారి, మంజుల రాణి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికులు ఉద్యమించాలి

నవతెలంగాణ-చండూరు

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనం, పెండింగ్ బిల్లుల కోసం మధ్యాహ్న భోజన కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్న పాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇప్పుడు ఇచ్చే వేతనానికి అదనంగా రూ.2000 పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించి 18 నెలలు దాటినప్పటికిని ఇంతవరకు అతిగతి లేదని, ప్రకటించిన నాటినుండి ఏరియస్‌తో సహా కలిపి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా



నల్లగొండ కలెక్టరేట్

వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులు అప్పులు తెచ్చిన దగ్గర మిత్తీలు కట్టలేక అప్పులు తేలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని



చండూరు

ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు కానీ కొత్త మెనూ ప్రకారం వండి పెట్టాలని ప్రభుత్వం అనడం భావ్యం కాదని కొత్త మెనుకు వెంటనే బడ్జెట్ కేటాయించి పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని తెలిపారు. కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ గుర్తింపు కార్డులు పీఎఫ్ఎస్సీ సౌకర్యము కనీస వేతనం, కాటన్ దుస్తుల యూనిఫామ్, వంటకు సరిపడా గ్యాస్‌ను పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు అడ్వాన్స్‌గా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కట్ట యాదయ్య, ముత్త వాణి, పల్లె కవిత, ఇర్గి యాదమ్మ, కట్ట యాదమ్మ, మరియమ్మ, లక్ష్మమ్మ, రేణుక, రాములమ్మ, సీత యాదమ్మ, కట్ట ఇందు, సీత కమలమ్మ, సుగుణమ్మ, ఏరుకొండ రాధిక, ముత్తమ్మ, స్వాతికా, పార్వతమ్మ, బొడ్డుపల్లి మంగమ్మ, పోలే మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా చెల్లించాలని కనీస వేతనం 26000 రూపాయలు నిర్ణయించాలని కొత్త



నార్కట్‌పల్లి

మేనకు బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎం పీడీవో కార్యాలయం ఆవరణంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష, కార్యదర్శి పాటి కృష్ణమ్మ బొబ్బలి అరుణ జ్యోతి, బత్తిని సునీత, సంగీత, బీరెల్లి రమణ, చిరుమర్తి హేమలత, జుబేదా, కల్లూరి లక్ష్మి గాలి లక్ష్మి పద్మ, బాసాని సంధ్య, బాసని భాగ్యమ్మ బుర్రి సుజాత, ఎల్లమ్మ, కాశమ్మ ,సుజాత, కాశీంబి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మధ్యాహ్న భోజన కార్మికులకు జీఓ నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో ఎంఈఓ ఆఫీస్ ఆవరణంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కార్యదర్శి పోలగోని యాదమ్మ, నిర్మల, కళమ్మ, రుతమ్మ, స్వప్న, పద్మ, వెంకటమ్మ, మల్లమ్మ, బుచ్చమ్మ, సత్తెమ్మ రేణుకా, సైదమ్మ, మల్లమ్మ, కౌసల్య, అనసూర్య, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అన్ని వర్గాల కుల సంఘాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు అని తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు, భువనగిరి రోడ్డులో 20 లక్షల వ్యయంతో గౌడ కమ్యూనిటీ హాల్‌కు ,10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్ఎంపీ డాక్టర్ల యూనియన్ భవన నిర్మాణ పనులకు, సంజీవయ్య నగర్‌లో 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 10 లక్షలతో నిర్మించనున్న ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌లతో కలిసి శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలు చెప్పే అమలు కాని ఎన్నికల మేనిఫెస్టోను చూసి తెలంగాణ ప్రజలు మోసపోరని చెప్పారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే తిరిగి కేసీఆర్‌ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. అందులో భాగంగా నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను మొత్తం బీఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మండల పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని, దేశానికి కావలసింది భగత్ సింగ్‌లేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ పేర్కొన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బీసీ బాలికల హాస్టల్‌లో భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలోని విద్యార్థి యువజన నాయకత్వంతోపాటు యావత్



నల్లగొండ కలెక్టరేట్

ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కావ్య, సింధు, రాధిక, కల్పన, లక్ష్మీ, దుర్గ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అవినీతి పాలనకు అంతం చేసేందుకు ఇంటికో భగత్ సింగ్ పుట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూర సైదా నాయక్ కోరారు. భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా గురువారం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు నాగేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్, వీరన్న, శ్రీకాంత్, ప్రసన్న, కావ్య, సునీత, శ్రావణి, సంధ్య, కవిత, మనిషా, శివ, అంజి, బాలు, రాజేష్, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు కామినేనిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కామినేని వైద్య విద్య కళాశాల నార్కట్‌పల్లిలో శుక్రవారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా గుండె సంబంధిత ఈసీజీ, టుడికో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కామిని వైద్య విద్య కళాశాల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు వ్యాధితో బాధపడేవారు కామినేని ఆస్పత్రిలో ఉచితంగా ఈసీజీ, టుడికో టెస్టులను పొందవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగంచు కోవాలని కోరారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని మన ఊరు మన ఎమ్మెల్యేలో భాగంగా పలు గ్రామల్లో అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే నోముల భగత్ శంకు స్థాపనలు, పూర్తి అయిన పనులు ప్రారంభోత్సవం చేశారు. మండలంలోని పొట్టిచల్మ గ్రామంలో పొట్టిచల్మా నుండి చలకుర్తి వరకు 2.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయేఆర్ అండ్ బీ రోడ్‌ను శంకుస్థాపన చేశారు. కొత్తలూరు పంచాయతీ లోని నుల్క వారి గూడెం నుంచి యాచారం వరకు రూ.3 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోతున్న ఆర్ అండ్ బి రోడ్ ను శంకుస్థాపన చేశారు.మన ఊరు -మన బడి పథకం కింద పెద్దవూర మండలం, చిన్న గూడెం గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన మౌలిక సదుపాయాలను, అదనపు తరగతి గదులు ప్రారంభించారు. పెద్దగూడెం పంచాయతీ పరిధిలోని చిన్నగగూడెం గ్రామంలో యాచారం వరకు 3 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోతున్న బ్రిడ్జి ను శంకుస్థాపన చేశారు.పెద్దవూర మండల కేంద్రంలో 49.72 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోతున్న మిషన్ భగీరథ అంతర్గత పైపు లైన్ నిర్మాణ పనులకు శంకుస్థపన చేశారు.వెల్మగూడెం నుంచి గర్నీకుంటవరకు 4.20 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణరెడ్డి, ఎంఈఓ బాలు నాయక్ మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డివిఎన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు



భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు అన్నారు. గురువారం భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా దొడ్డ నరసయ్య భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం రాబోవు తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైనారన్నారు గ్రూప్ వన్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణ చెప్పి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అనంతుల రాము షేక్ మౌలానా గుడి గుంట ల శ్రీకాంత్ మాధవరపు లక్ష్మయ్య సాగిశేకరు అశోక్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా లక్ష్మయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి



సూర్యాపేట జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 14వ వార్డు కు చెందిన కందుకూరి లక్ష్మయ్య తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ అవకాశం కల్పించారు. జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కందుకూరు లక్ష్మయ్య పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషిగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ప్రోత్సాహంతో పార్టీ అభివృద్ధి కోసం తనకు కేటాయించిన ఏరియాలో పనిచేసి గుర్తింపు పొందారు. సామాన్య కార్యకర్తగా పనిచేసిన లక్ష్మయ్య అంచలంచలుగా ఎదిగి నేడు జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ తన ను నియామకం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

మహిళా రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి


అర్వపల్లిలో..

- చలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఐద్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-అర్వపల్లి

కేంద్ర ప్రభుత్వం వచ్చేసార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. అక్టోబర్ ఐదు న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతంలో భాగంగా గురువారం మండలలోని రామన్నగూడెం గ్రామానికి చేరుకుంది ఈ సందర్భంగా మండల కార్యదర్శి వజే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. 27 సంవత్సరాల అనంతరం పోరాటాల ఫలితంగా నేడు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందింది అని చెప్పారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ ఎన్నికల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు అధికంగా పెరిగాయని ప్రజాప్రతినిధులు మంత్రులు సైతం మహిళలపై దాడులకు పాల్పడుతున్నారని డ్వాక్రా సంఘాల మహిళలకు అభయాసం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన సైదమ్మ జిల్లా నాయకురాలు మద్దెల జ్యోతి, జూలకంటి విజయలక్ష్మి, శ్రామిక మహిళ కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకురాలు కొప్పుల రజిత, శాఖ కార్యదర్శి జమలకుంట్ల కృష్ణయ్య, మర్రి సైదులు, రమావత్ రాములు, వజ్జే సైదయ్య, వినయ్, జమలకుంట్ల అంజయ్య, మర్రి నర్సయ్య, గుగ్గిళ్ల సైదులు, రామావత్ వెంకన్న, సుధాకర్, వజ్జే సాయి, రమావత్ కౌసల్య, పులకరం కలమ్మ, వజ్జే లచ్చమ్మ, కారింగుల రావులమ్మ ఉన్నారు.

తుంగతుర్తి: దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో మహిళలకు భద్రత లేదని మహిళలు స్వేచ్ఛను కోల్పోయి వంటింటికే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు.


తుంగతుర్తిలో..

గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మహిళా సాధికారతపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు మహిళా సాధికారత సాధించినపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా సాధికారిక బిల్లును సాధించి సమగ్రమైన మహిళా సమస్యలను సాధించాలని అక్టోబర్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేఘన, బోయిని సైదమ్మ జ్యోతి, మల్లమ్మ సావిత్రి పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండలంలో కేంద్రంలో గురువారం నిరవధిక సమ్మెను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్న కార్మికులకు కనీస వేతనం లేక, వంట బిల్లులు ఆరు నెలలు గడుస్తున్న రాకపోవడంతో తీర ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి గత అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసిఆర్ మూడు వేలు ఇస్తానని వాగ్దానం చేసినప్పటికీ నేటికీ ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కోడిగుడ్డుకు అదనంగా బిల్లు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు అమ్మని, వెంకటమ్మ, ధనలక్ష్మి, సరస్వతి, శ్రావణి, మానస, గోవిందమ్మ సైదమ్మ, సాలమ్మ, రోషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-చివ్వేంల

ఆత్మకూర్(యస్) మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాకేష్ అనే విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికే హాజరు శాతం తగ్గిపోతుందని, విద్యా ప్రమాణాలు దారుణస్థితికి చేరుకున్నాయని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉన్నతమైన పర్యవేక్షణ లేకపోవటమే ఈ దారుణలకు కారణమని, పిల్లలకు గురుకుల పాఠశాలలోనే రక్షణ లేకుండా పోయిందన్నారు. గురుకుల పాఠశాలలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ద్వారానే ఈ దారుణం జరిగిందని దీనికి కారకులైన వారిపై కఠినమైన చర్య తీసుకొని బాలుని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని బాలుని కుటుంబానికి పాతిక లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుత్ కోతలపై ఆగ్రహించిన రైతులు

నవతెలంగాణ-మఠంపల్లి



వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ రాకపోవడంతో పంటపొలాలు ఎండి పోతున్నాయని ఆగ్రహించిన బక్కమంతుల గూడెం రైతులు గురువారం హుజుర్ నగర్ మట్టపల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలూ వ్యవసాయానికి విద్యుత్ ఇస్తున్నామని పేపర్లలో చెపుతున్నా అమలుకావడం లేదన్నారు. ప్రస్తుతం పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే విద్యుత్ అంతరాయం లేకుండా అందించాలని డిమాండ్ చేసారు. సాగర్ నీరువిడుదల చేయాలన్నారు.

నేడు నియోజకవర్గంలో మంత్రుల పర్యటన

నవతెలంగాణ-అర్వపల్లి



నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో రూ.44 కోట్ల 45 లక్షల వ్యయంతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రి, రూ.10 కోట్లతో రోడ్ల నిర్మాణ ప్రారంభోత్సవానికి మండల కేంద్రంలో జాజిరెడ్డిగూడెం గ్రామంలో నీటిపారుదల శాఖ మాత్యులు రామరాజు విద్యాసాగర్ రావు తల్లిదండ్రుల పేరు మీదుగా నిర్మాణం జరిగిన ఫంక్షన్ హాల్ నిర్మాణంకు మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం విచ్చేయుచున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో విచ్చేయుచున్న సందర్భంగా ఏర్పాట్లను జిల్లా ఎంపీ. బడులింగ యాదవ్ పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గం గాదరి కిషోర్ అభివృద్ధి చేసి చూపించారని గోదావరి జిల్లాలో అన్ని రకాల మౌలిక వసతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ పర్యటన కార్యక్రమాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, ఆ పార్టీ మండల అధ్యక్షులు గుండ గాని సోమేశ్ గౌడ్, జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనరసియాదవ్, దేవాలయ ఛైర్మన్ చిలంచర్ల విద్యాసాగర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-హుజూర్నగర్



పట్టణంలో గ్రామాల్లోనూ పారిశుధ్యంతోనే సంపూర్ణంగా ఆరోగ్యంతో జీవించవచ్చని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 18 వ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇటీవల సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలో హుజూర్నగర్ మున్సిపాలిటీకి రూ.25 కోట్ల నిధులు వెచ్చించారని ఆ నిధులతో పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఆయా వార్డుల్లో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. స్వచ్ఛభారత్ టీవీస్ ఇండియన్ స్వచ్ఛత కార్యక్రమాల గురించి ఆయన మాట్లాడారు గతంలో గ్రామాలలో మురుగునీరు ప్రవహించేదని నేడు అందుకు భిన్నంగా సిసి రోడ్లు డ్రైనేజీలతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు ప్రజలు గ్రామాలు పట్టణాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అండ్ వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు వార్డ్ మెంబర్ కుంట ఉపేంద్ర సైదులు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్ నాద రెడ్డి దొంగరి మంగమ్మ ఎరగాని గురువయ్య గౌడ్ హరిబాబుతదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో అవినీతిపై మంత్రులను నిలదీస్తాం

నవతెలంగాణ-తుంగతుర్తి

సంక్షేమ పథకాల కేటాయింపులో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా రేపు తుంగతుర్తికి రానున్న మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలను ప్రశ్నిస్తామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2014 నుండి అధికారంలో ఉండి ఇన్ని సంవత్సరాలు పట్టించుకోకుండా కేవలం ఎన్నికల కోసమే నెలరోజుల ముందు హంగు ఆర్భాటాలతో శంకుస్థాపనలు చేయడం ఎన్నికల కోసమేనని నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లును పంచలేదు అని, డబుల్ బెడ్ రూం పాంచకపోగా, గృహలక్ష్మి పథకాన్ని పార్టీ కండువా కప్పుకొని, ఎమ్మెల్యేకు కమిషన్ ఇచ్చే వాళ్లకే ఇచ్చారు కానీ, అర్హులైన పేద ప్రజలకు ఇవ్వలేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మహేందర్ , ఉపాధ్యక్షులు కత్తుల నరేష్ , ఉప్పుల లింగయ్య, ఉపసర్పంచ్ లింగయ్య, వార్డు మెంబర్ చర్లపల్లి వెంకన్న, అంబటి రమేష్, శ్రీను, సైదులు, నాగరాజు, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కోటయ్య మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-చింతలపాలెం



దేశ బోయిన కోటయ్య మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి సుందరమలేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దేశ బోయిన కోటయ్య మృతి చెందడం పట్ల ఆయన స్పందించి సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపిన వారిలో పార్టీ కార్యదర్శి జంగాల పుల్లయ్య, మాజీ సర్పంచ్ గోపయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి, షేక్ మస్తాన్, చింతలచెరువు శీను ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు రాయల్ ఎన్ క్లేవ్ వద్ద ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి నిధులు 5 లక్షల రూపాయలతో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి గురువారం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్ నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు,వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి, కోళ్ల కోటిరెడ్డి, లంకెల నిరంజన్, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, స్థానికులు అంకులయ్యా తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆర్పీల వేతనం పెంపు పట్ల హర్షం

నవతెలంగాణ కోదాడరూరల్



మెప్మాలో పనిచేస్తున్న ఆర్పిలకు గౌరవ వేతనం రూ.4వేల నుంచి రూ.6 వేలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు శ్రమకు తగ్గట్టుగా వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు కెజ్జమ్మ, గిరిజా,నాగమణి, అరుణ,రాణి ,అఖిల, సాయమ్మ, జయలక్ష్మీ, సుష్మా సునీత, సైదమ్మ, సుహాసిని, రాణి,అనసూర్య, మాణిక్యం, మధురిమ, అర్చన బి ఆర్ స్ పార్టీ నాయకులు ,యూనియన్ నాయకులు గురుజీ పాల్గొన్నారు.

ఇమ్మడి సోమ నరసయ్య ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య ఆధ్వర్యంలో గురువారం నాలుగవ వార్డ్ లో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమనరసయ్య ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సోమనర్సయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని గణపతి మహారాజు కటాక్షం మూలంగా తిరుమలగిరి మున్సిపల్ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. పాడి పంటలు పిల్ల పాపలతో కలకాలం ప్రజలందరూ జీవించాలని కోరారు.అన్నదానం చేయడం మూలంగా మహాభాగ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండా ఈశ్వరయ్య,ఇమ్మడి అంజయ్య,శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్,గజ్జి ఉపేందర్, టి.రాంబాబు, దారం వెంకన్న, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సామ ఆంజనేయులు, దామెర ఉపేందర్, బుద్ధ మురళి, తాటిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మెన్‌గా సురేందర్ నియామకం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల గ్రంథాలయ చైర్మన్‌గా మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన మోడేపు సురేందర్ ను నియామకం చేస్తూ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన సురేందర్ గత 20 సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి రెండుసార్లు గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికై పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం చేశారు. ఇతను విద్యావంతుడైనప్పటికీ కళాశాలలో పార్ట్ టైం లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూ పార్టీ కోసం పనిచేశారు. తనపై నమ్మకంతో తన ను నియమించిన తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ తో పాటు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మునగాల



మునగాల మండల కేంద్రానికి చెందిన గొట్టిపర్తి వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం బాధిత కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన శాలివాహన వెల్ఫేర్ సొసైటీ రూ.20 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సిరికొండ అంతయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి శాలివా హన కులస్తులు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాలకు ఆర్థికంగా చేయూతని స్తున్నామని చెప్పారు.ఇప్పటివరకు మూడు లక్షల రూపాయల వరకు బాధిత కుటుంబాలకు సహాయం అందించి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు వుడుం కృష్ణ, పాల బిందెల నాగయ్య,పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశాలను రెగ్యూలర్ చేయాలి

-సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కరోనాలో కష్టకాలంలోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టి శ్రమించిన ఆశాలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట ఆశాలు నిర్వహిస్తున్న సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకోగా వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు గోవర్ధన, లక్ష్మి, నాగమణి, ఇందిరా, సుమలత, నాగలక్ష్మి, కవిత, సుజాత పాల్గొన్నారు.

చిలుకూరు: ఆశా వర్కర్లకు గణేశ వేతనం అమలు చేయాలని సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పనికి తగిన వేతనం అందించాలని సూచించారు ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుశీల లింగమ్మ నాగమణి పద్మ సునీత శైలజ సుహాసిని మున్ని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వట్టే జానయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట



ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. గురువారం స్థానిక వట్టే జానయ్య యాదవ్ నివాసంలో ఆయన సతీమణి 13వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక, జానయ్య తల్లి ఐలమ్మ కోడలు సిరి ఆకాంక్షల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా కాసరబాద్ రోడ్ లోని అపూర్వ బధిరుల పాఠశాలలో మానసిక వికలాంగులైన విద్యార్థులకు, దురాజ్ పల్లిలోని ఆలేటి ఆటం వరల్డ్ లో మానసిక వికలాంగులకు, వృద్ధులకు, వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వట్టే రేణుక మాట్లాడుతూ ఎల్లప్పుడూ మీ సహకారం తమ కుటుంబానికి ఉండాలని జన్మదిన వేడుకలకు హాజరైన ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వట్టే జానయ్య యాదవ్ పోటీలో ఉంటారని స్పష్టం చేశారు. వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, వల్లాల సైదులు, కుంభం వెంకన్న యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, అమృనాయక్, జానకి రాములు, ఆసిఫ్, జానయ్య అభిమానులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గణేష్ శోభాయాత్ర

నవతెలంగాణ-సూర్యాపేట



గణనాథుని శోభాయాత్ర అత్యంత వైభవంగా కన్నుల పండుగగా పట్టణంలో ప్రజలు జరుపుకున్నారు.గురువారం స్థానిక 44 వ వార్డులో కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి గణపతికి ఘనంగా నవరాత్రి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల డప్పు చప్పుళ్ల నృత్యాలతో, యువకుల డాన్సులు బాజా భజంత్రీలతో, చిన్న పిల్లల చిరు చిందులతో గణనాథుని శోభాయాత్ర అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు. ప్రకృతి కి హానీ కలిగించని మట్టి గణపయ్యని ప్రతిష్ఠించి వార్డు ప్రజల మన్ననలను వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ పొందారు . గణేష్ నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తొమ్మిది రోజుల పాటు గణనాథుని ఆశీస్సులు పొందుతూ చివరి రోజు శోభాయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పారెపల్లి భాగ్యలక్ష్మి, పారెపల్లి మహాలక్ష్మి దాండ్గే రూపా, మోత్కూరి సృజన, తేలుకుంట్ల వాసవి, ఉమారాణి, యలగందుల గౌతమ్, భరత్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ ఆర్భాటమే.. చేసింది శూన్యం



నవతెలంగాణ-పాలకీడు

రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేసినట్లు కేసిఆర్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణలో చేసింది శూన్యమని సిపిఎం పార్టీ విమర్శించింది. మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, రైతు సంఘం జిల్లా నాయకులు పాతూరు శ్రీనివాసరావులు, స్థానిక సీఏసీఎస్ డైరెక్టర్ లతో కలిసి మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో గొప్పగా లక్ష రూపాయలు రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు ఆచరణలో మాత్రం అంతంత మాత్రమే ఉందన్నారు. పాలకీడు మండలంలో పిఎసిఎస్ లో వెయ్యి మంది రుణమాఫీకి అర్హులుగా ఉన్నారని కానీ కేవలం 374 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా వారికి కాలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి గాని చేతలు మాత్రం గడప దాటడం లేదని వారు ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన వారందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మటేష్, బూసిపల్లి వెంకటరెడ్డి, కాటూరి శేషగిరి, కీత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేణుమాధవ్ మన మధ్య లేకపోవడం బాధాకరం

నవతెలంగాణ-కోదడరూరల్



సినీ హాస్యనటుడిగా, మిమిక్రీ ఆర్టిస్టుగా ఎంతోమంది అభిమానులను పొందిన వేణుమాధవ్ మన మధ్యన లేకపోవడం బాధాకరమని మాజీ సర్పంచ్, కళ మండలి గౌరవ సలహాదారులు పారా సీతయ్య అన్నారు. గురువారం పట్టణంలోని సీతయ్య కార్యాలయంలో తెర సంస్కృతిక కళా మండలి అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యాదర్శులు షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, సభ్యులు పోలిశెట్టి బ్రహ్మం, మాలోతు సైదానాయక్, బూర సైదారావు, చింతలపాటి శేఖర్, కొవ్వూరి వెంకట్రావు నాయుడు, చాప గోవిందరావు, ఆవుల గోపి, పంతులు, జగ్గు నాయక్, వీడియో శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com



సబ్ రిజిస్ట్రర్ కార్యాలయానికి మోక్షమెప్పుడో..?

- 2016 లో శంకుస్థాపన చేసిన సంబంధిత శాఖ మంత్రి మహమూద్ అలీ
- నేటికీ అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు నిర్మాణం చేపట్టలేదు. 2016లో అప్పటి డిప్యూటీ సీఎం, రెవిన్యూ, రిలీఫ్, రిహబిలిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్ అండ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మహమూద్ అలీ ,విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం పక్కన వెయ్యి చదరపు అడుగుల స్థలంలో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు.కానీ ఇంతవరకు భవనాన్ని నిర్మించలేదు.

కోట్లలో ఆదాయం....

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రఖ్యాతిగాంచిన యాదాద్రి దేవాలయం ఉండడంతో స్థిరాస్తి వ్యాపారం ఇక్కడ చాలా బాగా నడుస్తుంది. వ్యాపారులు నిత్యం వందల సంఖ్యలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెలకు రూ.4కోట్ల నుంచి 5 కోట్ల ఆదాయం ఇస్తూ సంవత్సరానికి సుమారుగా 50 కోట్ల ఆదాయం ఇస్తున్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సొంత భవనం



లేదు. సొంత భవనం కోసం శంకుస్థాపన చేసినప్పుడు 70 లక్షల నిర్మించేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. భవన నిర్మాణం చేపట్టకపోవడంతో 2017 సంవత్సరంలో ఆ నిధులు వెనక్కి తీసుకున్నట్లు సమాచారం.

అద్దె భవనంలో కొనసాగుతున్న కార్యాలయం

2016లో సంబంధిత శాఖ మంత్రి మహమ్మద్ అలీ శంకుస్థాపన చేసినప్పటికీ నేటి వరకు అతిగతి లేకపోవడంతో అద్దె భవనంలోనే కొనసాగుతుంది. గతంలో బస్వాపురం రోడ్డులో ఉన్న అద్దె భవనంలో కొనసాగేది. నెలకు రూ.9000అద్దె చెల్లించేది, ప్రస్తుతం పరిపాల సౌలభ్యం కోసం ప్రజలు ఇబ్బంది కాంప్లెక్స్ లోకి మార్చారు. కానీ అద్దె నెలకు రూ.35 వేల చెల్లిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పూర్తి చేసినట్లయితే ప్రభుత్వానికి నెలకు రూ.35వేల భారం తప్పేది.

మౌలిక వసతులు లేక ప్రజల ఇబ్బందులు

సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో కార్యాలయంలో సరైన నీటి సౌకర్యం లేకపోవడం, మూత్రశాలలు మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో వచ్చాన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీస్ కి వచ్చేవారు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గతంలో ప్రజలు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది.

ఈ విషయంపై భువనగిరి సబ్ రిజిస్ట్రర్ శ్రీనును వివరణ కోరగా తాను 2021 సంవత్సరంలో ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలవకుండా కార్యాలయ నిర్వహణ చేపట్టినట్లు తెలిపారు.

వెంటనే సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టాలి : టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ యుద్దీన్ గౌరీ



భువనగిరి జిల్లా కేంద్రంలో వెంటనే సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖ మంత్రి మహమ్మద్ అలీ శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో నేటికీ అద్దె భవనంలో కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టి, మౌలిక వసతులు కల్పించాలన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని ప్రొద్దుటూరుకు చెందిన బత్తుల శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి మృతిచెందాడు. మృతుని కుటుంబానికి గీతకార్మిక సహకార సంఘం నుండి మంజూరైన రూ.25 వేల చెక్కును గీత కార్మిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పల్సం బాలయ్య గౌడ్, కాటేపెల్లి వెంకులు గౌడ్, గంగాపురం లింగస్వామి గౌడ్ ,బురకల కుమార్ గౌడ్ , గునిగంటి బాలరాజ్ గౌడ్, పల్సం మహేష్ గౌడ్, కాసుల సాయిలు గౌడ్, బత్తుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన నిరాహార దీక్షలు గురువారం 415వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకి గుర్రం సిద్ధిరాములు చల్లూరి చిన్నపోశయ్య కలకుంట్ల కొమురయ్య, మారబోయిన సోమయ్య, కొన్నేరంచంద్రం బందేలయాదగిరి కటకం నాగేష్, పీర్లపల్లిస్వామి వడ్లకొండరమేష్ కొమ్మగానీమైసయ్య రచ్చనర్సింహులు కలకుట్లరమేష్ ఎలగందులశ్రీనివస్ లెల్లెపటి పాపిరెడ్డి, పాము సతయ్య, యం.డి.హుషేన్, తటి ప్రభాకర్ ,లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపు శ్రీశేలం," సంఘీభావం ప్రకటించారు.

యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలోని యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి రిక్కల ఇందిరసత్తిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్‌ను యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రిక్కల భాస్కర్ రెడ్డి,యువ చైతన్య యూత్ అధ్యక్షులు రిక్కల ప్రవీణ్ రెడ్డి,ఉపసర్పంచి సాయిరెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ బీజెపి మండల అధ్యక్షులు రిక్కల సుధాకర్ రెడ్డి,మారగోని జంగయ్య,మెట్టు నర్సిరెడ్డి,మారగోని అశోక్ తదితరులు పాల్గొన్నారు.



చెవిలో పూలు పెట్టుకొని ఆశాల నిరసన

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనమివ్వాలని, ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలని అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగుని లలిత, మండల అధ్యక్షురాలు పల్లెర్ల జ్యోతి, నాయకురాలు శోభా, సంతోషా, సౌభాగ్య, అలివేల సుజాత, పద్మ, పావని, బాలమణి, వనజ, లక్ష్మీ లు పాల్గొన్నారు.

భువనగిరిలో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరు టౌను

జిల్లా కేంద్రంలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించలని బీజేవైఎం నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ను గురువారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఎంతోమంది యువత హైదరాబాద్ లో ఉన్నటువంటి ఐటీ కేరిడార్‌లో ఉద్యోగాల కోసంప్రయాణాలు చేస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని, అక్కడ నివాసం ఉన్నట్లయితే అధిక ఖర్చులతో ఇబ్బందులు ఏదురుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో హైటెక్ ఏర్పాటు చేసినట్లయితే వారంతా ఇక్కడే ఉపాధి చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఐటీ ఏర్పాటు ద్వారా ఆలేరు, భువనగిరి నియోజకవర్గం, మోత్కూరు, చౌటుప్పల్, రామన్నపేట, జగదేపూర్ జిల్లా కేంద్రం చుట్టుపక్కల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఐటీ హబ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే

భగత్ సింగ్‌కు నిజమైన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరుటౌన్

నేటి యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే , భగత్ సింగ్ నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్టీ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ 116 జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భగత్ సింగ్ 22 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి .గణేష్ ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల. నాగరాజ్ ఉపాధ్యక్షులు కంతి. విక్రమ్, కాముని. ప్రణయ్, రాజు, డివైఎఫ్ఐ నాయకులు వడ్డమాను.విప్లవ్ , తాడిపల్లి . ప్రశాంత్ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.


ఆత్మకూర్ఎం

ఆత్మకూర్(ఎం) : స్వాతంత్రసమరయోధుడు భగత్ సింగ్ 116 జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని శివాజీ యూత్ కార్యాలయంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరే మల్లేష్, మజ్జిగ నరేష్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు నీటి యువత కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మురారి శెట్టి వెంకటేశ్వర్లు, మల్ల క్రాంతి, కోరే మహేష్, పంజాల వివేక్, వినయ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమయ్యేంతవరకు సమ్మె

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు పూర్తిగా కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో వచ్చేంతవరకు సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు పెండింగ్ బిల్లులు విడుదల చేసామని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి పత్రికలలో స్టేట్ మెంట్ ద్వారా తెలిపారని, కార్మికుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు మాత్రం రాలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు నిర్మల, సంధ్య లక్ష్మీ స్వప్న, శ్యామ్, అనసూర్య, మమత, వాణి, కృష్ణవేణి, లలిత పాల్గొన్నారు.

యువజన విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీగాపాండు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా అరే పాండును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్పు , ఆలేరు శాసన సభ్యురాలు, గొంగిడి .సునీత , ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి నియమించారు. శలువతో సన్మానించారు. ఎన్నికకు సహకరించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులకు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, గంగుల. శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని, ఎమ్మెల్యే గెలుపుకు శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు.

ఆర్నెళ్లల్లో అన్నారు.. ఆరేండ్లైనా కాలవలు పూర్తి కాలే...

- చిన్న నీటి పారుదల కాలువలపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు
- టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా



నవతెలంగాణ- రామన్నపేట

ఆరు నెలల్లో ధర్మారెడ్డి పల్లి కాలువ నిర్మాణం పూర్తి చేస్తామని, 2017 లో నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కాలువ వెడల్పు, ఆధునికీకరణ పనులకు మండల కేంద్రంలో శంకుస్థాపన చేసి ఆరేండ్లయినా పూర్తి కాలేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతకుల అంజయ్య, రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర రైతు నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పాలకుల అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువల నిర్మాణం పూర్తి కాకపోగా కాలువ కింద భూములు కోల్పోయిన రైతులకు భూ నష్టపరిహారం కూడా అందలేదని వారు ఆరోపించారు. 2003లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మండలంలోని వెల్లంకి నుండి శివనేని గూడెం వరకు ధర్మారెడ్డి కాలువ తవ్వకానికి శంకుస్థాపన చేశారన్నారు.2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి మరొక సారి ధర్మారెడ్డి కాలువకు రామన్నపేటలో శంకుస్థాపన చేశారని తెలిపారు. 24.5.2006 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోచంపల్లి మండలంలోని పిల్లయిపల్లి గ్రామం నుండి నుండి చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం వరకు 66 కిలోమీటర్లు 40 చెరువులు నింపి వాటి ద్వారా 11,300 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని అప్పటి ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రులు శ్రీ జానా రెడ్డి, శత్రుచర్ల విజయరామరాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారని తెలిపారు. అదే క్రమంలో పనులు పూర్తి కానీ ఈ కాలువలు వెంటనే పూర్తి చేయాలని, రైతులకు భూ నష్టపరిహారం అందించాలన్నారు. సీఎం కేసీఆర్ ఏడేండ్ల క్రితం హరితహారం కార్యక్రమంలో భాగంగా గుండ్రాంపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ధర్మారెడ్డి కాలువ, పిల్లయిపల్లి కాలువ, బునాది కాలువలకు 350 కోట్ల రూపాయలు ప్రకటించి తక్షణమే విడుదల చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. 350 కోట్లల్లో ధర్మారెడ్డి పల్లి కాలువ వెడల్పుకు, ఆధునికీకరణకు రు.69.90 కోట్ల రూపాయలతో నిర్వహించనున్న పనులకు నాటి నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు 2017లో రామన్నపేట పట్టణంలో ఆర్భాటంగా శంకుస్థాపన చేసి, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆరు నెలలు పూర్తి చేస్తామని ప్రకటించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పర్యవేక్షణ లేకపోవడంతో ఇప్పటికి పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. వెంటనే ఈ కాలువల మీద ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షులు నీల యాదయ్య, టీఎన్ఎస్ఎఫ్ యస్.ఎఫ్ రాష్ట్రకార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగు యువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, వెల్లంకి గ్రామశాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహా, నాయకులు పోచబోయిన మల్లేశం, తాటిపాముల రాజు, కందాల రాజేష్, పాల్గొన్నారు.

నేడు కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం మహాసభ

తెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం 78వ మహాసభ శుక్రవారం ఆసంఘ ఆవరణలో ఉదయం 10:00 గంలకు జరుగుతుందని మేనేజర్ గంజి మార్కండేయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. .2022-23 వరకు వార్షిక నివేదిక సమర్పణ ఉంటుందని సభ్యులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

బతుకమ్మ ఆడి అంగన్వాడీల నిరసన


భువనగిరి రూరల్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అంగన్వాడి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని చెస్తున్న సమ్మెలో భాగంగా భువనగిరి ఎమ్మార్వో ఆఫీస్ ముందు గురువారం రోడ్డుపై బతుకమ్మలు ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల పట్ల కేంద్రాస ప్రభుత్వాలు మొండి వైఖరిగా ఉండడం సరికాదని, అంగన్వాడి ఉద్యోగులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న అంగన్వాడీల కోరుతున్నా కోరికలు గొంతెమ్మ కోరికలు కావని, ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తాన్న పథకాలను ప్రజల్లోకి తీసుకు పోవడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారని, అంగన్వాడి ఉద్యోగుల పట్ల కక్షతోరిని


రామన్నపేట

డిమాండ్లు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ,బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ హెల్పర్స్ అండ్ యూనియన్ నాయకులు రుక్మిణి, శ్యామల, భాగ్య పద్మ , పుష్ప, భువనేశ్వరి, సత్యలక్ష్మి, పావని, ధనలక్ష్మి, లక్ష్మిలు పాల్గొన్నారు.

రామన్నపేట : అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న సమ్మె 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో గురువారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు మాట్లాడుతూ అంగన్వాడీల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. రాజ్యాంగబద్ధంగా సమ్మె చేస్తున్న వారిపై అధికారులు బెదిరింపులకు పాల్పడుతూ సమ్మెను విచ్ఛిన్నం చేసి, పోరాడకుండా కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు అందించి, గ్రాడ్యూటిని అమలు చేయాలన్నారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నా పర్మినేంటుకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షకార్యదర్శులు గురుక లళిత, బాదె మంజుల, బద్రున్నిస, సమత, మేడి పుష్ప, సరళ, అనసూర్య, కవిత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మెకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ,ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖర్చుల నిమిత్తం కోసం పదివేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బూరుగు స్వప్న, భాగ్యలక్ష్మి ,రజిత, గిరెడ్డి పద్మ బాల లక్ష్మి, నిర్మల, భూలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని గురువారం బీజేపీ మండల ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద గత 18 రోజులు గా దీక్ష చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జెగ్గర్ల ఆనంద్ గౌడ్, సినీయర్ నాయకులు తిరుమల క్రిష్ణ , ఎలబోయన రవిశంకర్,సతీష్ యాదవ్, సోషల్ మీడియ పులిమామిడి నరేశ్ చారి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి తగదని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. పట్టణంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు, దీక్షా శిబిరంలో అంగన్వాడీ టీచర్లు ఒంటి కాలిపై నిలబడి నిరసన ప్రదర్శన


ఆలేరుటౌన్

నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీద్యోగుల సమ్మె 18 వ రోజుకు చేరుకుందన్నారు. అంగన్‌వాడీలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేనియెడల అంగన్వాడి ఉద్యోగులు, ఆయాలు ప్రత్యక్ష పోరాటలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ. ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం. పద్మ ,బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి. శ్రీనివాస్ గౌడ్ అంగన్వాడి టీచర్ల దీక్షకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో


రాజాపేట

సిఐటియు మండల కార్యదర్శి సంగీ.రాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు. దీప, అంగన్వాడి సెక్టార్ నాయకులు కలమ్మ, శాంత, విజయ , సంపూర్ణ , జీ.రమ , పద్మ ,లక్ష్మి ,శారద, స్వర్ణలత , అనురాధ ,ఉపేంద్ర ,సరిత, సిహెచ్.సరిత , నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ రీజియన్
శుక్రవారం | సెప్టెంబర్ 29,2023 | www.navatelangana.com

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుగా దీప



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలుగా మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గదాపాక దీపను నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయం వద్ద నియామక పత్రం అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, ఎంపీ, కోమటిరెడ్డి, జిల్లా అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి , జనగాం, ఉపేందర్ రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి బీర్ల, ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ కుడుదుల నగేష్, ఎంపీపీ అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

డీసీసీ ఉపాధ్యక్షునిగా వాకిటి అనంతరెడ్డి



నవతెలంగాణ -వలిగొండరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షునిగా మండలంలోని అరూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాకిటి అనంత రెడ్డి నియమితులయ్యారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందాల రామకృష్ణారెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, వెలిమినేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిఅన్నారు గురువారం మండలంలోని పల్లెపాడు, పారుపల్లి గ్రామాలలో నూతననిర్మించ గ్రామపంచాయతీ కార్యాలయాలకు, ఖప్రాయపల్లి గ్రామంలో ఖప్రాయపల్లి గ్రామం నుండి మోదుబావి గూడెం, ఉప్పలపాడు గ్రామం వరకు నిర్మించే బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన, పారుపల్లి గ్రామంలో బిసి, ఎస్సీ కమిటీ హాల్‌లను, మోదుబావి గూడెం గ్రామంలో అశురఖాన(పీర్ల కొట్టం)లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాలువ పనులను పూర్తి చేస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చుట కోసం తన సొంత డబ్బులు 56 లక్షలు వెచ్చించి పనులు పూర్తి చేసినానని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం దళిత, బీసీ బందు పథకాల ద్వారా నిరంతరం రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వాల సమయంలో మండలంలో తాగు నీటి సమస్య ఎక్కువగా ఉండేదని ఆమె అన్నారు. మండలంలోని బిక్కేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ లతో భూగర్భ జలాలు పెరగగా మండలంలో పంటల దిగుబడి పెరిగిందని ఆమెఅన్నారు.ఆలేరునియోజకవర్గ ప్రజలసమస్యల పరిష్కారంకోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు ప్రతి కంఠం చంతం రాజు పావని కోటేశ్వరిల నూతన శ్రీరుద్రా బోటిక్,డిజైనింగ్, కుట్టుకేంద్రంషాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి కొడిత్యాల నరేంద్ర గుప్తా, ఎంపీడీవో బి యాదగిరి, ఎంపీఓ పద్మావతి, పంచాయతీరాజ్ ఏఈ సునీత, సర్పంచులు జన్నాయికోడె నాగేష్ ,సుబ్బూరి వెంకటేశం, లగ్గాని రమేష్ గౌడ్, సామ వరలక్ష్మి, బబ్బూరి మాధవి, ఎంపీటీసీలు బండ హంసమ్మ, యాస కవిత, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మండల నాయకులు పి పూర్ణచంద్ర రాజు, కే భానుప్రకాష్, కాలే మల్లేష్, కే బిక్షపతి పి హేమలత, ఎస్ అరుణ తదితరులు పాల్గొన్నారుం

మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు పర్యటించనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో సుమారు 44 కోట్ల రూపాయలతో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మంత్రి పాల్గొననున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లతోపాటు ఆయా కార్యక్రమాలకు సంబంధించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రేపటిలోగా ఏర్పాట్లన్ని పూర్తి చేయాలన్నారు. మంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా అధికారులందరూ తమకు కేటాయించిన పనులను సమర్థవంతంగా చేయాలన్నారు. కలెక్టర్ వెంటఅడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు. డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, తుంగతుర్తి ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్. డిసిహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

మునుగోడు అభివృద్ధేలక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుజ్జ,మల్లారెడ్డి గూడెం, రాజన్నబావి, అల్లందేవిచెరువు, కోతులాపురం, గుడిమల్కాపురం, చిమిర్యాల, శేరిగూడం, ఎర్రగుంట, కొత్తగూడం, వాయిల్లపల్లి, కొర్రతండా, పోర్లగడ్డ తాండ, కుర్ర తండా, నారాయణపురం, కడిలబావి తాండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతానన్నారు. కేసీఆర్ తనకు మరోసారి అవకాశం కల్పించారన్నారు. ఆశీర్వదించి గెలిపిస్తే మునుగోడును అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. నాలుగేండ్లుగా మునుగోడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో మునుగోడుకు పట్టిన శని వదిలిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ని గెలిపించాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. అప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్,ఎంపీటీసీ సభ్యులు యాదయ్య,నర్రి పావని,నరసింహ,దోటి జంగయ్య,దోనూరి శ్రావణి, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,సర్పంచులు మైల యాదవ రెడ్డి, దోనూరు జైపాల్ రెడ్డి,దోనూరి సుశీల, కట్టెల బిక్షపతి,సర్ పెల్లి లావణ్య,జక్కర్తి పాపయ్య, నాయకులు మన్నే ఇంద్రసేనారెడ్డి, కూసుకుంట్ల సత్తిరెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, వల్లూరి గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ -వలిగొండ

ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా పారదర్శకంగా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్ అన్నారు. గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మండల కార్యదర్శి సిర్పంగి స్వామితో కలిసి మాట్లాడుతూ ఏకపక్షంగా అధికార పార్టీ నాయకులు తమ కార్యకర్తలకు కేటాయించుకోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే గ్రామ సభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కోసం సుమారు 5వేల పైగా లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి పథకం,బీసీ, మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపిక విషయంలోబీఆర్ఎస్ నాయకులు ఎవరికి కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి, కర్ల కంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి, కల్కూరి ముత్యాలు, నాయకులు వివిధ శాఖల కార్యదర్శులు దయ్యాల సత్య రాములు,వల్సం లింగం,దొడ్డి బిక్షపతి, దండెం నర్సిరెడ్డి, రాధారపు మల్లేశం, చేగురి నగేష్, మారబోయిన నరసింహ, కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, సుర్కంటి రామచంద్రా రెడ్డి, చేగురి నరసింహ,వేముల లక్ష్మయ్య, పిట్టల అంజయ్య, మంగ బాలయ్య,చెరుకు జంగయ్య,ఉంద్రాటి పాపయ్య, బొడ్డు రాములు, దొడ్డి యాదగిరి, కల్కూరి రాంచందర్, కందుల బాలయ్య, ముంత స్వామి, తదితరులు పాల్గొన్నారు



ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం గ్రామ కమిటీల ఏర్పాటు

- అఖిలపక్షాల నాయకులు

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి. వీరేశం, కో కన్వీనర్ మొరిగాడి .చంద్రశేఖర్ అన్నారు.క్లాత్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే గేట్ వద్ద, అసోసియేషన్ అధ్యక్షులు బేతి.నరసింహులు, జిల్లా నాయకులు బేతి.కృష్ణ హరి, బాంబే. రవి, చోల్లేటి, ప్రకాష్,అంబటి. జగన్, కీర్తి పవన్ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ దీక్షలు మూడో రోజు చేరుకున్నాయని ,కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుందన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ వచ్చి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ సభ్యులు ఆర్. జనార్ధన్, అయిలీ. సత్తయ్య, చెక్క. వెంకటేశు, సముద్రాల. సత్యం, బెజాడి కుమార్,మొరిగాడి. శ్రీశైలం,బడుగు. జహంగీర్, తుంగ.కుమారు,కెమిడి. ఉపలయ్య,గ్యార . నరేష్,కొల్లూరు. రాజయ్య,నల్ల మాస తులసయ్య,పద్మ.సుదర్శన్,ఎండి. సలీం, పేరేపు.రాములు,సంఘీ.నవీన్, నెమలి. అంజిబాబు,గానగని. మల్లేశం, జర్నలిస్టులు తోట. మల్లయ్య, యేలుగుల. కుమారస్వామి, చింతగింది.కృష్ణ ,దాసి.శంకర్, గుండు. మధుసూదన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

30న జీపుజాతాను జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి బట్టుపల్లి అనురాధ



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 30న అఖిలభారత మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగే జీపుజాతాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. గురువారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జీపుజాతా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల హక్కులను కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులు స్త్రీల మనుగడను సవాల్ చేస్తున్నాయన్నారు. సాధించుకున్న హక్కులపై దాడి జరుగుతుందన్నారు. మహిళలు, దేశాన్ని రక్షించుకుందామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తొమ్మిది సంవత్సరాలు గడిచినా తీసుకురాని బీజేపీ ప్రభుత్వం కాలం ముగింపు దశలో హడావిడిగా ఈ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి నియోజకవర్గాల పునర్విభజన, జనగణన తర్వాత అమలుచేస్తామని చెప్పడం మహిళలను మభ్యపెట్టి మోసగించడమేనన్నారు. బిల్లు తక్షణమే అమలుచేయాలని డిమాండ్‌చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలన్నారు. రాజ్యాంగం మౌళిక స్వభావాన్ని కాపాడుకోవాలని, బీజేపీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న ఈ జీపుజాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, జిల్లా సహాయకార్యదర్శి దోనూరి నిర్మల, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల జయమ్మ, దొడ్డి ఆండాలు, ఎమ్‌డి.రేష్మ పాల్గొన్నారు.



వినాయక మండపాల్లో బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు

నతెలంగాణ -రాజాపేట

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయిమందిరం ట్రెస్ట్ లో ఆర్య వైశ్యులు నెలకొల్పిన గణపయ్య వద్ద ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భజరంగ్ యూత్, సుభాష్ యూత్ గణనాథుడిని దర్శించుకున్నారు.మార్కండేయ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాల్వపల్లి , దూది వెంకటపూర్ గ్రామాలలో ప్రత్యేక పూజలు చేశారు అనే సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భవాని పెంపొందించుకొని ఆధ్యాత్మిక భావాలను కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది



- సామాజిక కార్యకర్త వేముల సైదులు
- కక్కిరేణిలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందనీ, ఆయన ఆలోచనలు, ఆశయాలు, ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన గొప్ప విప్లవకారుడని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు. గురువారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో షహీద్ భగత్ సింగ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే ధీరుడు భగత్ సింగ్ అని ఆయన అన్నారు. సెప్టెంబర్ 28న జన్మించిన ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడాన్నారు. 1931, మార్చి 23న భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్‌వాలా జైల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారన్నారు. ఉరి కంబం ఎదురుగా కనిపిస్తున్నా వారు అధైర్య పడలేదని, చిరునవ్వుతోనే మృత్యువును కౌగిలించుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కన్నెబోయిన యాదయ్య, మంద్ర ముత్యాలు, ఈదులకంటి శివకుమార్, తిరుగుడు పరుశురాం, చింతల మల్లేష్, కన్నెబోయిన యాదయ్య, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

నవతెలంగాణ-పాలకీడు

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదని, టీడీపీ జిల్లా నాయకుడు ఇంజమూరి వెంకటయ్య విమర్శించారు. ప్రజల నుంచి పెద్ద మొత్తంలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి అర్హులను గుర్తించే వరకు బాగానే ఉందన్నారు. కానీ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అధికార పార్టీ సర్పంచులు, నాయకులు, తమకు నచ్చిన పేర్లు రాసి పంపిస్తే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సలహా మేరకే పేర్లు రాసి పంపామని, ఇండ్లు వారికే వస్తాయని టిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో బహిరంగంగానే చెపుతున్నారని విమర్శించారు. నిబంధనలు పాటించకుంటే హైకోర్టులో పిటిషన్ వేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎమ్మెల్యే పైళ్లను కలిసిన చిత్తాపురం గ్రామస్తులు



నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని చిత్తాపురం గ్రామస్తులు గురువారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డిని హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కలసి చిత్తాపురం గ్రామానికి పాల సంఘం భవనం మంజూరు చేయాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, పాల సంఘం చైర్మన్ కందాడిశ్రీనివాస్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లభోలు నరసింహ , రాచమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌కు బయోడేటాను అందజేసిన మొగులయ్య



నవతెలంగాణ- రామన్నపేట

నకిరేకల్ నియోజకవర్గం బీ.ఉనీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న నకేరేకంటి మొగులయ్య గురువారం బిజెపి ఎలక్షన్ కమిటీ కన్వీనర్, హుజరాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్‌ను కలసి తన బయోడేటాను అందజేసినట్లు ఆయన గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గం నుండి బీజేపీఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించవలసిందిగా కోరినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, యాదాద్రి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్ ముదిరాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శానకొండ మల్లికార్జున చారి, మండల కోశాధికారి బట్టే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మగ్గు నరసింహ తదితరులు ఉన్నారు.

ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆపరేటర్లు స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో తమ ఆపరేటర్లుగా పనిచేస్తున్నామని సుమారు 1619 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారని వీరందరికీ జూనియర్ అసిస్టెంట్ గా పే స్కేలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఆపరేటర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని మీరు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్టేట్ చీఫ్ అడ్వైజర్ రామకృష్ణ హుజూర్నగర్ గరిడేపల్లి మఠంపల్లి మేళ్లచెరువు పాలకీడు ఆపరేటర్లు సాయి లక్ష్మి రాంబాబు నరసింహ వంశీ వినయ్ సైదులు రెహమాన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ వే సైడ్ ఏమిటిస్ అవార్డు ప్రదానం



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరిలో నూతన హోటల్ వివేరాకు వచ్చిన అవార్డు పర్యాటక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ శిల్ప కళ వేదికలో రాష్ట్ర మోటల్ అసోసియేషన్ అధ్యక్షులు వివేరా వెంకట్ రెడ్డి కి బెస్ట్ వే సైడ్ ఏమిటిస్ అవార్డును రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి వర్యాల శ్రీనివాస్ గౌడ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, నిఖిల, మనోహర్, లక్ష్మయ్య, దీపిక రెడ్డి, సద్ది రాఘవేందర్ రెడ్డి, బాలరాజ్, ప్రస్సనా కుమార్ పాల్గొన్నారు.




అన్నదాన కార్యక్రమంలో దైద రవీందర్

రామన్నపేట: మండలం కేంద్రంలో శివాలయం యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాల మండపంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేశం, మోటే మహేష్, మోటే క్రాంతి, తోటకూరి నరేష్, బట్టే సంతోష్, రంజిత్, కొమ్ము నర్సింహ, ప్రమోద్, బద్రి, అనిల్, జెమ్మి నరేష్, చిందం లింగస్వామి, యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , చనగోని రాజశేఖర్ గౌడ్, వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భయపెట్టిస్తున్న అడవి పందులు

నవతెలంగాణ -బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామంలో రాత్రి సమయంలో అడవి పందులు ఊరంతా తిరుగుతూ వాహనదారులను అటు, గ్రామస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఏ సమయంలో అయినా ఎక్కడినుండి వచ్చి దాడి చేస్తాయని,వన్య ప్రాణులు గ్రామాలలోకి ప్రవేశించడాన్ని చూసి భయభ్రాంతులకు గురౌతున్నారు.కేవలం స్టోన్ క్రషర్లు, బాంబుల కంపెనీ లలో నిబంధనలకు విరుద్ధంగా పేల్చుతున్న భారీ శబ్దాల కారణంగానే అడవిలో ఉండాల్సిన వన్య ప్రాణులు గ్రామాలలోకి ప్రవేశిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు హరీశ్‌రావు పర్యటన

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టి.హరీశ్‌రావు శుక్రవారం జిల్లా లోని కట్టంగూర్ మండలం చెరువు అన్నారం,నకిరేకల్ మండల కేంద్రం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటలకు కట్టంగూర్ మండలం చెరువు అన్నారం గ్రామం సమీపం లో ఆయిటి పాముల ఎత్తి పోతల పథకం పనులకు శంఖు స్థాపన చేస్తారని, నకిరేకల్ పట్టణంలో మధ్యాహ్నం 1.15 గంటలకు గ్రంధాలయ భవనం ప్రారంభం,మధ్యాహ్నం 1.30 గంటలకు సబ్ ట్రెజరీ కార్యాలయానికి ప్రారంభోత్సవం, 1.45 గంటలకు డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం కు శంఖు స్థాపన చేస్తారని,మధ్యాహ్నం పట్టణం లో మినీ స్టేడియం లో పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారని తెలిపారు.

రాజగోపాల్ రెడ్డి పయనం ఎటువైపు

- సొంతగూటికా...అధికార బీఆర్ఎస్‌లోకా!
- బీజేపీ కార్యక్రమాలకు దూరం వెనుక అంతర్యం ఏమిటి?
- అయోమయానికి గురవుతున్న అభిమానులు



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో నైనా బీజేపీనీ వీడుతారనే చర్చ నియోజకవర్గంలో జోరందుకుంది. ఆయన అభిమానులు ఊహించినట్టుగా తిరిగి తన సొంత గూటికి కాంగ్రెస్‌కు వెళ్తారని కొందరు అంటుండగా కార్యకర్తలు అభిమానుల ఊహాగానాలకు భిన్నంగా అధికార బీఆర్ఎస్‌లోకి వెళ్తారని మరికొందరు చర్చించుకుంటున్నారు. కర్ణాటక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌కు ఊపు పెరగడమే కాకుండా రోజురోజుకు రాష్ట్రంలో కాంగ్రెస్ బలం పెరుగుతుండడంతో బీఆర్ఎస్ బలం పెంచుకునేందుకు మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగినట్టు చర్చ జరుగుతుంది. అందులో భాగంగానే బీజేపీ ముఖ్య నాయకులపై గురి పెట్టినట్లు తెలుస్తుంది. రాజగోపాల్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన వివేక్‌తో జరిపిన చర్చల్లో ఫలితం లభించినట్లు ప్రచారం జరుగుతుంది.రాజగోపాల్ సైతం వివేక్‌తో పాటు గులాబీ గూటికి చేరనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కమలం నేతలు గులాబీ గూటికి చేరేందుకు సన్నద్ధమౌతుండడంతో ప్రతిపక్షాల ఆరోపించినట్టుగానే కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ఒక్కటేననే ఆరోపణలకు బలం చేకూరుతుంది. సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో పర్యటించక పోవడం కార్యకర్తలతో కలవకపోవడం పట్ల బీజేపీ కార్యకర్తలు పలు అనుమానాలకు గురవుతున్నారు.ఉంటే బీజేపీలో ఉండు లేదంటే బీఆర్ఎస్‌లో చేరు అని కమలం పార్టీ ఢిల్లీ పెద్దలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తుంది.బీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలుపొంది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి సపోర్టు చేయాలని కమలం పెద్దలు సూచించినట్లు ప్రచారం జరుగుతుంది.ఇదే గనుక నిజమైతే రాష్ట్రంలో టిఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలుపొంది కేంద్రంలో బిజెపి మాట దక్కించుకునే అవకాశం రాజగోపాల్ రెడ్డికి సునాయాసం ఆవుతుందనే చర్చ జరుగుతుంది.ఇప్పటికే మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా చూసుకుంట ప్రభాకర్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆయన నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారు. టిఆర్ఎస్ నుంచి గతంలో ఎంపీగా గెలుపొందిన బూర నర్సయ్య గౌడ్ పార్టీకి రాజీనామా చేయడంతో ఎంపీకి పోటీ చేసే సరియైన అభ్యర్థి లేకపోవడంతో బీఆర్ఎస్ అధిష్టానం సైతం రాజగోపాల్ రెడ్డిని పార్టీలోకి రప్పించేందుకు రహస్యంగా మంతనాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరితే ఎంపీగా గెలుపొందడం సునాయసం మవుతుందని ఆయన అభిమానులు అంటున్నప్పటికీ బీజేపీ కార్యకర్తలు మాత్రం నిరత్సాహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎన్నికల్లో మూడో స్థానంలో ఉండే బీజేపీ రాజగోపాల్ రెడ్డి రాక వల్ల ఉప ఎన్నికల్లో రెండో స్థానానికి బీజేపీ ప్రతిష్ఠ పెరిగిందని ఆయన పార్టీ వీడితే బీజేపీ పరిస్థితి ఏంటని చర్చించుకుంటున్నారు.రాజగోపాల్ రెడ్డికి బీజేపీని వీడే ఆలోచన లేకపోతే పార్టీ కార్యక్రమాలు ఎందుకు నిర్వహించారని కార్యకర్తలు అంటున్నారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లో బిజెపిని వీడుతారని వీడితే బీఆర్ఎస్ లోకి వెళ్తారా? కాంగ్రెస్ లో కి వెళ్తారా? అనే క్లారిటీ లేక కార్యకర్తల, అభిమానులు అయోమయానికి గురవుతున్నారు.

పోలీసుల పహారాలో కొత్తగూడెం,చింతలపాలెం

- భూ తగాదాల్లో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో మృతి



నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో భూ వివాదంలో గాయపడి వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయంలో 17 మందిని గుర్తించాం అని జిల్లా యస్.పి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన యస్ఐ హరీష్‌రెడ్డిని సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్ చేయడం జరిగిందన్నారు. శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం అని యస్.పి గారు వెల్లడించారు. కాగా చికిత్స పొందుతూ మృతి చెందిన వాచ్యా మృత దేహం కొత్తగూడెం గ్రామానికి చేరింది. వచ్యా మృత దేహాన్ని తీసుకెళ్ళి పార్వతి ఇంటి వద్ద ఆందోళన చేసే క్రమంలో పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్ వైపు తరలించినట్లు స్థానికులు తెలిపారు. డి.యస్.పి ప్రకాష్ ఆధ్వర్యంలో కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల నుండి భారీగా పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేశారు. డీఎస్పీ ప్రకాష్ మాత్రం వాచ్యా మృతికి కారకులైన వారందరిపై కేసులు నమోదు చేసి, కొందరిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఘర్షణలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇతరులు ఎవరైన గ్రామంలో అలజడి లేపిన, కక్ష్య పూరితంగా ప్రేరేపించిన అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని కోదాడ డీఎస్పీ ప్రకాష్ స్పష్టం చేశారు.

ఎంఎస్.స్వామినాథన్ మృతి పట్ల నివాళి

- మాటూరి బాలరాజు



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భారత దేశ హరిత విప్లవ పితమహుడు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం ఎస్ నాథన్ 98 ఏళ్ల వయసులో చెన్నై లో తుది శ్వాస విడిచారు .వారి మృతికి తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కరువు ఆకలి నుండి భారత దేశాన్ని వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్ది 142 కోట్ల భారత ప్రజానీకానికి ఆహారాన్ని అందించే గొప్ప దేశంగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ౧ 1970లో ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ జనరల్ గా, భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శిగా పదేళ్ల పాటు విశేషమైన సేవలు అందజేశారని 1987 లో చెన్నైలో స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ను స్థాపించారు దాని ద్వారా ఆయన మొదటి ప్రపంచ ఆహార బహుమతిని అందుకున్నాడు స్వామినాథన్ అనేక అవార్డ్ లను అందుకున్నారు. 1971లో రామన్ మెగసెసే అవార్డ్ 1986 లో ఆల్బర్ట్ ఐన్స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డ్ పేర్కొన్నారు.

అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్



నవతెలంగాణ-గుండాల

రాష్ట్రంలోని పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం వాసవి గార్డెన్ లో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అధ్యక్షతన నిర్వహించిన గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేద ప్రజల ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను కాంగ్రెస్ నాయకులు లూటీ చేశారన్నారు.లబ్దిదారులకు ఇచ్చే లక్ష రూపాయల బిల్లులో వారు రూ:20 వేల 500 లు ప్రభుత్వం అందిస్తే మిగతా డబ్బులు అప్పు చేస్తే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 3920 కోట్ల రూపాయలను కేసీఆర్ మాఫీ చేశారన్నారు.కుల వృత్తులకు పెద్ద పీట వేయడానికి బీసీ బంధు ప్రవేశ పెట్టారని ఆ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు.గృహలక్ష్మి,దళిత బంధు, బీసీ బంధు,గొర్రెల యూనిట్లను అర్హులైన లబ్దిదారులకు అంచలంచెలుగా అందుతాయన్నారు.పేద ప్రజలకు అవసరానికో సంక్షేమ పథకాన్ని ప్రవేశ పెడుతున్న కేసీఆర్ నీ మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు.అనంతరం మండలంలోని 20 గ్రామాల 290 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరి పత్రాలను ఆమె అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖలీల్,ఎంపీడీఓ జి శ్రీనివాసులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్,రైతు బంధు సమన్వయ కమిటీ కన్వీనర్ గడ్డమీది పాండరి గౌడ్,ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి,సర్పంచ్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దార సైదులు,బొంగు శ్రీశైలం,సర్పంచ్ లు మలిపెద్ది మాధవిరెడ్డి,మొసలి విజితారెడ్డి,గూడ ఉపేంద్ర,పందుల రేఖ,జక్కుల భిక్షమయ్య,సంగి బాలకృష్ణ,యాస భాషిరెడ్డి,తూనం రమేష్,పాల అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం లోని బేగంపేట గ్రామం నుండి సుమారుగా 100 మంది బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన సుమారుగా 100 మంది గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. స్తేపు కిరణ్ కుమార్, బొమ్మగాని ప్రభాకర్ ,బిచ్చల అశోక్, పీర్లపల్లి బాలస్వామి, తులసి బాలరాజ్, పెద్దోళ్ల శీను, నీల సత్తయ్య, గోనె ప్రవీణ్ ,కొత్తపల్లి ప్రసాద్, లేగల మహేష్, ఓరుగంటి ఎల్లమ్మ ,జల్లభారతమ్మ, కూతురు సుగుణ, గోరుగంటి లక్ష్మి, ఓరుగంటి నర్సమ్మ, తదితరులు చేరిన వారిలో ఉన్నారు. పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్యను గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడుగ పెంటయ్య గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, రవీందర్ చౌహాన్, ఎర్రోళ్ల బాబు,భూపతి యాదగిరి, ఇంజనరేష్, పాండవుల బసవయ్య, బాలరాజు ,వీరయ్య, బాల మల్లేశం, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు వ్యవసాయం రైతు అభ్యుదయం కోసం జీవితాన్ని అంకితం చేసిన స్వామినాథన్ కమిటీ నివేదిక ద్వారా వ్యవసాయ రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపిన స్వామినాథన్ కు జోహార్లు అని అన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం



- తెలంగాణ బీసీ కమిషన్ చైర్మెన్ కృష్ణమోహన్

నవతెలంగాణ-చౌటుప్పల్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికి ఆదర్శమని, ఆయన సేవలను తెలంగాణ ప్రజలు గుర్తించుకున్న తీరు అబ్బురమని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. తెలంగాణ జాతిపితగా పిలువబడే ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితానికి సంబంధించిన అనేక కోణాలను ఆవిష్కృతం చేస్తూ రూపొందించిన యూనిటీ చిత్రాన్ని బుధవారం బాపూజీ జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ప్రదర్శించినట్టు చిత్ర నిర్మాత చిరందాసు ధనుంజయ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణమోహన్‌తోపాటు సినీ నటి పూనమ్ కౌర్ పాల్గొని మాట్లాడారు. చిత్ర దర్శకులు బడుగు విజయ్‌కుమార్ ప్రతిభా పాటవాలను కొనియాడారు. చిత్ర నిర్మాత ధనుంజయ ప్రయత్నాన్ని అభినందించారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ డాక్యుమెంటరీ చిత్రం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తుందని తెలిపారు. చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు దర్శకుడు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విమలక్క, రోషం బాలు, మాజీ ఎమ్మెల్యే ఎన్నాల శ్రీరాములు, గుజ్జ సత్యం, ఎర్రమాద వెంకన్న, మచ్చ సుధాకర్, రాపోలు జ్ఞానేశ్వర్, గోశిక యాదగిరి, గుండేటి శ్రీధర్, గజం గురునాథం, గడ్డం వెంకటేశం, రామనర్సయ్య, మధు, భాను, మహేశ్, రాజు, సతీశ్‌చారి, కూరెళ్ల శ్రీనివాస్, చిలివేరు మృత్యుంజయ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వేముల వీరేశం

నకిరేకల్:నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం గురువారం రాత్రి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జీ మానిక్‌రావు ఠాక్రే ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చేనేత కార్మికుడు ఆత్మహత్య..



నవతెలంగాణ- రామన్నపేట

అనారోగ్య కారణాలతో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పద్మశాలి కాలనీకి చెందిన మిర్యాల కిష్టయ్య (73) చేనేత వృత్తి పై జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కిష్టయ్య మనస్థాపానికి గురై కాలనీ సమీపంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తాను వెంట తెచ్చుకున్న చేనేత బద్దే తాడుతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఎం లక్ష్మయ్య సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఫిర్యాదు అందలేదని కుటుంబ సభ్యుల ద్వారా ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఆయన సందర్భంగా తెలిపారు.

గ్రామసభల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరగాలి



నవతెలంగాణ -ఆలేరుటౌన్

దళిత బంధు , గృహలక్ష్మి పథకాలకు లబ్దిదారులను గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాలని మండలంలోని పటేల్ గూడెం గ్రామ పాలకవర్గం డిమాండ్ చేసింది. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పుల్లం పద్మ యాదిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. అనంతరం గ్రామ సెక్రెటరీ మీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ కొంతమంది వార్డు సభ్యులు బుధవారం గ్రామసభను బహిష్కరించారు. గ్రామసభలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారులకు తగిన విధంగా న్యాయం చేయాలని,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ కోరారు. మాజీ ఎంపీటీసీ పిక్క. శ్రీనివాస్ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ఎంపికలో లబ్దిదారులకు మరింత న్యాయం జరిగే విధంగా ఎమ్మెల్యే గొంగిడి .సునీత దృష్టికి తీసుకువెళ్లి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి, నిడిగొండ. వాలి, వార్డు సభ్యులు బొమ్మ కంటి .సిద్దులు , కాలువ. గౌతమి, గ్యర . ఏలియా, కేవీపీఎస్ జిల్లా నాయకులు, గ్యర. అశోక్, పొన్నాల. లక్ష్మయ్య , వస్పరి. బాల నరసయ్య, బండ. శ్రీను,జి. పోచమ్మ,జి. లక్ష్మి ఎస్.లక్ష్మి, జి. కిష్టమ్మ ,టి .లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు

- రీజనల్ మేనేజర్ శ్రీదేవి
- డిప్యూటీ రీజనల్ మేనేజర్ మాధవి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదగిరిగుట్ట డిపోలో ఆగష్టు, సెప్టెంబర్ నెలలో ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన ఆర్టీసీ ఉద్యోగులకు నల్లగొండ రీజనల్ మేనేజర్ ఎస్. శ్రీదేవి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్ మాధవి ల చేతులమీదుగా బుధవారం రాత్రి ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ప్రగతి చక్రం పురస్కారాల పేరుతో ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, నగదును అందజేస్తామని తెలిపారు. ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన కండక్టర్లు జి.తిరుమలయ్య, వి.నారాయణ, ఎస్.కరణలాల్, ఎండి.నిజాముద్దీన్, డ్రైవర్లు ఎంఎస్ .రెడ్డి, కె.లవయ్య, కె.యాదయ్య , ఎస్.యాదయ్య, మెకానిక్ లు ఎ.బాబూలాల్, మల్లేష్‌లను అభినందించారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి శ్రీనివాస్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ ,ఏఈ హనుమా నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం చేయాలి



నవతెలంగాణ - భువనగిరి

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య అన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆఅ సంఘం కార్యవర్గ సమావేశం ఎలగందుల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని కొత్తగా రైతులకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని మధ్య దళారీలను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పైళ యాదిరెడ్డి , జక్కా దయాకర్ రెడ్డి , ,నాయకులు ఉప్పల కొమురయ్య, యాదగిరి, మల్లారెడ్డి, తెడ్డు ఆంజనేయులు, నర్సింలు, ఎస్కే ఆనంద్ ,అరుట్ల సుశీల దేవి పాల్గొన్నారు.



పైప్ లైన్ పగిలి వృథాగా నీరు

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు పురపాలక సంఘంలోని ఎవరెస్టు విద్యాలయం వద్ద పైప్ లైన్ పగిలి దాదాపు నెల రోజుల నుండి పైప్ లైన్ పగలడంతో నీరు వృథాగా పోతుంది.నీరు వృధా పోతుండడంతో కాలనీ అంతా బురదమయంగా మారింది. కాలనీవాసులకు, వాహనదారులకు ,విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. ఇళ్ల చుట్టూ పరిసర ప్రాంతం లో నీరు నెల్వ వుందనీ, బురద, దోమల తో ఇబ్బంది పడుతున్నామనీ కాలనీవాసి మల్లేశం తెలిపారు. వెంటనే సమస్య పరిష్కరించాలని స్థానిక కౌన్సిలర్‌ని,పురపాలక సంఘం అధికారులను కోరారు.

కాంగ్రెస్ నియోజకవర్గ నూతన కమిటీల నియామకం

నవతెలంగాణ,-మిర్యాలగూడ

మిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ అధ్యక్షులుగా గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని కాల్వపల్లికి చెందిన తలకొప్పుల సైదులు, దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పొదిలి శ్రీనివాస్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాకునూరి బసవయ్య, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా మాలికాంత రెడ్డి, మాడుగుల పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా గడ్డం వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల మండల అధ్యక్షులుగా గాజుల శ్రీనివాస్, అడవిదేవులపల్లి మండల అధ్యక్షులుగా రమావత్ బాలు నాయక్ లను నియమించినట్లు తెలిపారు. పాత కమిటీలు రద్దు అయినట్లు తెలిపారు.

మున్సిపాలిటీ భవ నిర్మాణ పనులకు ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం పురపాలక శాఖ ఇటీవల పట్టణాభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయల కేటాయించారు. మున్సిపాలిటీ భవనం నిర్మాణానికి రూ.3కోట్లు వెచ్చించనున్నారు. ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి . సునీత మహేందర్ రెడ్డి ఈ నెల 30న భూమి పూజ చేయనున్నారు. మున్సిపల్ అధికారులు నూతన మున్సిపల్ భవన నిర్మాణ నమూనాను విడుదల చేశారు. మున్సిపల్ స్థలంలో వున్న భారీ వృక్షాలను గురువారం తొలగించారు . పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, అధికారులు పరిశీలించారు

ఇడుకుల్ల ఎట్టయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇడుకుల్ల ఎట్టయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మాల్‌లో ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఎట్టయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్,పూల యాదయ్య,మల్లోజు జగన్, బాదేపల్లి నిరంజన్,గ్యార పోషయ్య, మోగుతాల శంకర్,మధు, కట్కూరి నారాయణ గౌడ్,యాదయ్య,జిట్ట జగదీష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా, తదితరులు ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనం 18 000 వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన వంట కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను ఉద్దేశించి వెంకటయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు శేఖరా చారి, మాడుగుల సైదులు, సిపిఐ నాయకులు వింజమూరు నరసింహ, శంకర్, సైదులు కార్మికులు సిద్దే సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి గురువారం పరిశీలించారు. ఎన్జి కళాశాల వద్ద జరుగుతున్న పనులు, మర్రిగూడ జంక్షన్, ఐటి పార్క్ దగ్గర నిర్మాణంలో ఉన్న రోడ్ పనులు, ప్లాంటేషన్ పనులను, అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నిర్వహిస్తున్న పనులు, రోడ్డు పనులను అలాగే కళాభారతి సైట్‌లో నిర్మాణంలో ఉన్న శంకుస్థాపన పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కాంట్రాక్టర్లు, ఈఈ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అల్పాహార వితరణకు చైర్మెన్ భార్గవ్ దాతృత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు ప్రతిరోజు చేపడుతున్న ఉచిత నిత్య అల్పాహార వితరణ కార్యక్రమం గురువారం నాటికి 324వ రోజుకు చేరుకుంది. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమం ద్వారా సేవలు అభినందనీయమని చైర్మెన్ భార్గవ్ అన్నారు. మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఉచిత నిత్య అల్పహార వితరణకు దాతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సిజేఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, బీఎం.నాయుడు లయన్స్ లీడర్స్ జెడ్‌సీ.ఏచూరి భాగ్యలక్ష్మి మురహరి దంపతులు, సామ శ్రీనివాస్ సింగు, రాంబాబు, శంకర్ రెడ్డి, శంకర్ వాలంటరీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ భార్గవ్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు, తిరునగర్ భార్గవ్ పుట్టినరోజు వేడుకలు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో ఘనంగా నిర్వహించారు. చైర్మెన్ భార్గవ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా టీఎన్‌బీ ఆధ్వర్యంలో చైర్మన్ క్యాంపు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ జర్నలిస్టులు చైర్మన్ భార్గవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ కేఎన్. ప్రసాద్ ఉన్నారు. కౌన్సిలర్లు ఉదయభాస్కర్, సలీంతోపాటు నాయకులు మిత్ర బృందం శ్రేణులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఉబ్బేపల్లి మధు, గయాస్, రేపాల రమేష్ ,అల్లాని రమేష్, వహీద్ తెడ్ల జవహర్ బాబు, వహీద్, ఖాదర్, అమృతం సత్యం, తదితరులు ఉన్నారు.

లడ్డూ వేలం రూ.99,999

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో శ్రీకృష్ణయుత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా గురువారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో బీఆర్ఎస్ యువ నాయకులు నడింపల్లి నరేష్ యాదవ్ వేణుశ్రీ రూ.99,999కి లడ్డు కైవసం చేసుకున్నారు.

కుక్కల బెడద తీరేదెన్నడో?

- పట్టించుకోని అధికారులు, పాలకులు
- ఒక్కరోజే నలుగురిపై దాడి
- చిన్నారులను గాయపరుస్తున్న శునకాలు
- రోడ్ల మీద ప్రయాణించాలంటే భయపడుతున్న ప్రజలు
- పూర్తి స్థాయిలో నియంత్రణ చేపట్టని అధికారులు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ లో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాబ్రాంతులకు గురవుతున్నారు.నందికొండ మున్సిపాలిటీలలోని పైలాన్ మరియ హిల్ కాలనిలలో కుక్కల సంతతి పెరిగింది. కుక్కలను చంపకుండా వాటి సంతతిని పెరగకుండా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి మున్సిపల్ అధికారులు,పాలకులు వాటిని సైతం ఎక్కడా అమలు చేసిన దాఖలాలు లేవు.సోమవారం హిల్ కాలనీ కి చెందిన పున్నా రోహిత్, సిరికొండ జయసింహ పాఠశాల నుండి వచ్చి సాయంత్రం ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న సమయంలో పిచ్చి కుక్కలు దాడి చేసిన ఇద్దరు చిన్నారులను గాయపర్చాయి.సోమవారం ఒక్కరోజే కుక్కల దాడిలో నలుగురు గాయపడ్డారు.గత నెలలో చిన్నారి నిహారిక కుక్కల దాడిలో గాయపడి రాబిస్ వ్యాధి సోకి దవాఖానలో మృత్యువుతో పోరాడుతున్న ఘటన మరువక ముందే మరో తాజాగా జరిగిన ఘటనతో ప్రజలు భయబ్రాంతులకు గురౌతున్నారు.ఇదే తరహాలో కమలా నెహ్రూ ఏరియా దవాఖానలో పదుల సంఖ్యలో బాధితులు చికిత్స తీసుకుంటున్నా వాటి నియంత్రణకు మాత్రం చర్యలు కరువయ్యాయి.

నందికొండ మున్సిపాలిటీలో పట్టణంలో పెరిగిన సంతతి

వీధి కుక్కల సంతతి రోజురోజుకూ అధికమవుతోంది. ప్రస్తుతం నందికొండలోని ఆయా వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు రోడ్ల వెంట ప్రయాణించేందుకు నానా కష్టాలు పడుతున్నారు. కుక్కల భారినపడి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన సందర్భాలున్నాయి. ఇందులో ఎక్కువగా చిన్నారులే ఉన్నారు. కుక్కలను చంపవద్దని అధికారులు చెబుతున్నా వాటి సంతానం వృద్ధి చెందకుండా ఆరోగ్యశాఖ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కుక్కల భయానికి ఇంటి నుండి చిన్నారులను బయటకు పంపలేక, కర్ర సహాయంతో తప్ప బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా కాలనీల ప్రజలు పేర్కొంటున్నారు.

చిన్నారులను వెంటాడుతూ గాయపరుస్తున్న వైనం

కుక్కకాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతునే ఉంది. ఆరు బయటకు ఆడుకోవడానికి వచ్చిన చిన్నారులను, దుకాణాలకు తినుబండరాల కోసం వెళ్తున్న వారిని వెంటాడి గాయ పరుస్తున్నాయి.ఇప్పటికైనా పశు సంవర్ధకశాఖ, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో కుక్కల బెడదపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

కుక్కల బెడదను నివారించాలి..ప్రజలను కాపాడండి..

కౌన్సిలర్ రమేష్ జి



నందికొండ మున్సిపాలిటీలో కుక్కల బెడదను నివారించి చిన్న పిల్లలను ,ప్రజలను రక్షించాలి.గతంలో మున్సిపాలిటీ కాక ముందు హెల్త్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో చర్యలు చేపట్టేవారని మున్సిపాలిటీ ఏర్పడిన తరువాత కుక్కల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.కుక్కల నివారణకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి చర్చలు జరగలేదు.కుక్కలను బోనులో బంధించి జనసంచారం లేని ప్రదేశంలో వదలాలి.నిత్యం చిన్నారులు స్థానికులు కుక్కకాటుకు గురౌతున్నారు.వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలి

చరక యాదగిరి,సామాజిక కార్యకర్త



నందికొండ మున్సిపాలిటీలో పిచ్చికుక్కల బారిన పడుతున్న నందికొండ మున్సిపాలిటీ అధికారులు పాలకులు కుక్కల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. గతంలో ఎన్ఎస్పి హాయంలో ఉన్నప్పుడు అడపాదడపా కుక్కల నివారణకు చర్యలు చేపట్టేవారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత అధికారులు మరియు పాలకులు తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి కుక్కల భారీ నుండి ప్రజలను రక్షించాలి.

గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మన ఊరు- మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మెన్ ఇస్లావత్ రామచందర్ నాయక్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖు స్థాపనలు చేశారు. మండల కేంద్రంలో 31 లక్షల వ్యయంతో నిర్మించిన మండల విద్య వనరుల కేంద్రం, ఎర్రచెరువు తండాలో 20 లక్షల వ్యాయంతో నిర్మించిన సీసీ రోడ్లు, జాల్ తండాలో 90 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన పలు అభివృద్ధి పనులకు ప్రారంబోత్సవాలు చేశారు. అదేవిధంగా 1 కోటి 40లక్షలతో తిరుమలగిరి ఆర్ అండ్ బీ నుంచి శిల్గాపురం వరకు బీటి రోడ్డు వయా ఎల్ 4 కెనాల్, ధన్సింగ్ తండా వద్ద 1కోటి 20 లక్షల వ్యయంతో వేములవాగు బ్రిడ్జి, ధన్సింగ్ తండాలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ,1కోటి 40లక్షల వ్యయంతో పిల్లిగుండ్ల తండ నుంచి చేకోలం తండా వరకు సీసీ రోడ్డు ,పిల్లిగుండ్ల తండాలో 20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, చెంచువాని తండాలో 20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల పనులకు శంఖుస్థాపనలు చేశారు. చెంచువాని తండాలో 36మంది చెంచువాళ్ళకు ఇండ్ల స్థలం పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్రృమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, ఎంఈఓ తరి రాము, మార్కెట్ చైర్మెన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, పాక్స్ వైస్ చైర్మెన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు చంప్లి, స్వామినాయక్, బాజు శంకర్ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమల్, దేవస్థాన కమిటీ చైర్మెన్ నాగేండ్ల వెంకట్‌రెడ్డి, ఏఐబీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షనాయక్, మండల రైతు సంఘం అధ్యక్షుడు పగడాల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ రోడ్డు వాసుల ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మార్కెట్ రోడ్డు విస్తరణకు మేము అడ్డంకి కాదని, వ్యతిరేకం కాదని, కోర్టు ఉత్తర్వులు అనుసరించి మాకు న్యాయం చేసి విస్తరించాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ రోడ్డు కాలనీవాసులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కనుకుంట్ల శంకర్‌రెడ్డి, కనుకుంట్ల సుధీర్‌రెడ్డి, చెన్న చంద్రశేఖర్, రావిరాల అశోక్, రావిరాల శ్రీను, పెండెం శంకర్, వీపూరు ధనమ్మ, మిరియాల హేమలత, పెండెం జయమ్మ, చౌగొని శీను, చౌగోని నాగరాజు, కందాల మహేందర్, సుగ్రీవుడు, చెనగాని వెంకన్న, యాదగిరి, గున్నాల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృదే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలకు 2 వేల రూపాయల వేతనాలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్పీలు గురువారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గతంలో ఆర్పీలకు 4 వేల రూపాయలు చేసిన కేసీఆర్ ఇప్పుడు మరో 2 వేలు పెంచుతూ మొత్తం ఆరువేల రూపాయలు అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ చీరా పంకజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాట్మెంటన్ జట్టుకు టీ షర్టుల అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాద్ నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఈ నెల 29 నుంచి నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ అండర్ 11 షటిల్ బ్యాట్మెంటన్ జట్టు సభ్యులకు టీ షర్టులను అందజేశారు. నల్లగొండ జిల్లా నుంచి సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనున్న అండర్ 11 జట్టులోని 15 మంది సభ్యులకు బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ టీ షర్టులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ ప్రెసిడెంట్ పీ.నవీన్, వైస్ ప్రెసిడెంట్ సికిందర్‌రెడ్డి, జిల్లా కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతికి సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రముఖ వ్యవసాయ నిపుణులు, దేశంలో రైతుల సమస్యలపై అనేక సూచనలు సలహాలు ఇచ్చిన మహెూన్నత వ్యక్తి స్వామినాథన్ మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. రైతులు పంట సాగు కోసం పెట్టుబడికి రెట్టింపు ఆదాయం రావడం కోసం రైతులకు మద్దతు ధర ఉండాలని దేశవ్యాప్తంగా రైతుల పోరాటాలు నిర్వహించిన వ్యక్తి అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా రైతుల సమస్యలను అధ్యయనం చేసి రైతులకు కావాల్సినసమగ్ర నివేదికను తయారుచేసి అనేక ప్రభుత్వాలకు సూచనలు చేసిన ఏ ప్రభుత్వం కూడా స్వామినాథన్ కమిషన్ అమలు చేయలేదని తెలిపారు. స్వామినాథ కమిషన్ అమలు చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ అధినేత, జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం, అప్రజా స్వామికమని, కావాలని కక్షపూరితంగానే జగన్ ప్రభుత్వం చంద్రబాబుపై కేసులు పెట్టిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డి, నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్వీ. యాదవ్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును జగన్ ప్రభుత్వం నిరంకుశంగా ఎలాంటి ఆరోపణలు లేకున్నా అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేశారని విమర్శించారు. టీడీపీ పుట్టింది హైదరాబాద్‌లోనేనని మంత్రి కేటీఆర్ నిరాహార దీక్షలు చేయకూడదని, ఐటి ఉద్యోగులను బెదిరించడం తగదన్నారు. టీడీపీ నేత ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు దగ్గర పదవులు అనుభవించి బీఆర్ఎస్‌లోకి వెళ్లి తెలుగుదేశం పార్టీకి, పార్టీ అధినేతకు వ్యతిరేకంగా మాట్లాడటం శోచనీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి బీఆర్ఎస్‌ను ఓడ గొట్టడం ఖాయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి కూరెళ్ల విజయ్‌కుమార్, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నాయకులు కాంచనపల్లి క్రాంతి, జంపాల చంద్రశేఖర్, బూతం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు నల్లగొండ జిల్లాలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మిర్యాలగూడ క్యాంపు కార్యాలయంలో భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు. రెండు గంటలకు దామరచర్ల, అడవి దేవులపల్లి మండలాలో బీటీ రోడ్డు, గిరిజన గురుకుల బాలుర వసతిగృహం భవనం శంకుస్థాపన చేయనున్నారు. మంత్రి పర్యటనలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే భాస్కరరావు కోరారు.

చెరుకుపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-డిండి

చెరుకుపల్లి గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చెరుకుపల్లి పరిధిలోని ఇరవైఒక గ్రామ పంచాయతీల తీర్మానాలు సేకరించి ఎమ్మెల్యేకి ఇచ్చినట్లు తెలిపారు. మండల ఏర్పాటు కోసం కృషి చేస్తానాని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి సర్పంచి ఏమిరెడ్డి సుధామణి వెంకటరెడ్డి, గోకమళ్ళ చెన్నయ్య, మీసాల మల్లికార్జున్, వింజమూరి వెంకటేష్, ముడి శేఖర్, మీసాల లక్ష్మణ్, ముడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మెన్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అమ్మనబోలును మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతిపాదిత ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం అమ్మనబోలు, పల్లేపహడ్, బెండల్ పహాడ్, సూరారం, తుర్కపల్లి, కుంకుడుపాముల, ఉప్పలంచా, రామనుజాపురం గ్రామస్థులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలిపారు. ఆయనతో పాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డిని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోలు ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, గ్రామల సర్పంచ్‌లు బద్దం వరలక్ష్మి రామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ జాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

●ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మహిళల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో ప్రారంభమైన జీపు జాత వివిధ మండలాలు తిరుగుతూ ఆత్మకూర్ (ఎస్) మండల పరిధిలోని ఏపూరు గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు బిజెపి హామీ ఇచ్చింది తప్ప 9 సంవత్సరాలుగా ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మహిళా బిల్లును ఎన్నికల కోసం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. మహిళల హక్కుల రక్షణ భరోసా భద్రత కల్పించాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. విస్తతం చేయాలన్నారు. కేరళ, తమిళనాడు తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పని దినాలు సంవత్సరానికి 200 రోజులు పెంచాలన్నారు. పేదల ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల 50 వేలు ఆర్థిక సాయం అందించాలన్నారు. అర్హులైన పేదలందరికీ 125 గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా 2021 వ సంవత్సరంలో26046మంది,2022వ సంవత్సరంలో31677 మంది లైంగిక దాడులకు గురయ్యారని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, లైంగిక దాడులు పెరిగాయని తెలిపారు. కేంద్రంలో ఉన్న ప్రజాప్రతినిధులు,మంత్రులు సైతం మహిళలపై దాడులు పాల్పడుతున్నారని ఆరోపించారు. పుట్టిన పసిపాప నుండి ముసలి వరకు దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కోసం మహిళలు గలమెత్తి ఉద్యమించాలన్నారు. మహిళలకు పని భారం పెరగటం వల్ల పౌష్టికాహారం లేక అనారోగ్యానికి గురవుతున్నారని 57 శాతం మంది మహిళలు రక్తహీనత బాధపడుతున్నారని అన్నారు. 67 శాతం మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో 67% పోషికారం లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్థిక,మానసిక పరిపుష్టి అందాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలానికి విచ్చేసిన ప్రచార జీపు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన పోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా జిల్లా నాయకురాలు మద్దెల జ్యోతి,అండం నారాయణమ్మ ఏపూర్ గ్రామ ఉప సర్పంచ్ అవిరె పద్మ ఎరుకల ఉప్పమ్మ ,పార్వతమ్మ, పూలమ్మ, మల్లమ్మ సీపీఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య , మండల కమిటీ సభ్యులు నూకల గిరి ప్రసాద్ రెడ్డి సాన బోయిన ఉపెందర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నకిరేకల్‌కు మంత్రుల రాక

ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూర్, నకరేకల్ మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టీ.హరీష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి హాజరుకానున్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో పాటు జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాట్లను, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టంగూరు మండలం చెరువు అన్నారంలో మధ్యాహ్నం ఒంటిగంటకు ఐటిపాముల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన, నకిరేకల్ పట్టణంలో గ్రంథాలయ భవనం, సబ్ ట్రెజరీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మినీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. వారి వెంట అధికారులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వేతనాలు ఇవ్వాలని జీపీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ముందు గురువారం ధర్నాకు దిగారు . గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల కార్యదర్శి ఆరూరి శ్రీను మాట్లాడుతూ ప్రతిసారి గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామంలో రెగ్యులర్గా నెలకు జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చెక్కులపై సర్పంచ్, ఉప సర్పంచ్ సకాలంలో సంతకాలు పెట్టకపోవడంతో వారి కుటుంబం గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ దేశ బోయిన మల్లమ్మ మాట్లాడుతూ ఉప సర్పంచ్ చెక్కులపై సంతకం చేయలేదన్నారు. గ్రామపంచాయతీ నిధుల నుండి డ్రా చేసి రెండు రోజుల్లోగా వారి జీతాలను ఇస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆరూరి సెంబయ్య దేశబోయిన నరసింహ గ్రామపంచాయతీ కార్మికులు ఆరూరి మల్లేష్, మంకాల మల్లమ్మ, మెరుగు మల్ల శంకరయ్య, మంకాల బాలమ్మ, లచ్చమ్మ ,స్వరూప, అండాలు, సత్తమ్మ, బొడిపల్లి నరసింహ, గోలి నరసింహ, మంకాల మల్లయ్య ,యాదయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో అత్యధిక ధర పలికిన కేతేపల్లి వినాయకుడి లడ్డు

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని కేతపల్లి గ్రామంలో శ్రీ రాఘవేంద్ర యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని లడ్డు గురువారం వేలం పాటలో అదే గ్రామానికి చెందిన దండిగా శంకరయ్యయాదవ్ రూ.2,60,000 లకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. నాంపల్లి మండలంలోనే అత్యధిక ధర పలికింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులతో పాటుగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భగత్ సింగ్ జయంతి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనంలో గురువారం స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 126 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ భరత్ సింగ్ చిన్న వయస్సులోనే భారత దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, సహ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ శరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : భగత్ సింగ్ పోరాటం యువతకు ఆదర్శమని తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ ప్రాంతీయ ఇన్‌చార్జి ధరావత్ లింగనాయక్ అన్నారు. భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐవైఎఫ్ నాయకులు జిల్లా యాదగిరి, చారి, దేవరకొండ చంద్రమౌళి, ఏఐటియుసి నాయకులు వరపట్ల వెంకన్న, అస్గర్, జానయ్య నాయక్, వెంకన్న, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో...

షహీద్ భగత్ సింగ్ 116 వ జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షు హరి ప్రసాద్, ఆరిఫ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు నవీన్, ఇంద్ర, హనుమాయ, నాయకులు శివ, పవన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-నాంపల్లి



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన పసుపుల చిలకయ్యకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన మూడు లక్షల ఎల్‌ఓసిని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి గురువారం లబ్ధిదారుని కుటుంబ సభ్యుడైన పసుపుల శ్రీనుకు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం గ్రామ సర్పంచ్ జల్లెల్ల యాదమ్మ సైదులు, బీఆర్ఎస్ నాయకులు జెల్లల సైదులు, కడారి శీను పాల్గొన్నారు.